RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -268 పేజీలు - 08 వెల - 04/- శనివారం 2 ఆగస్టు 2025

## జాతీయ ఉత్తమ చలనచిత్ర

# అవార్డుల ప్రకటన



- ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కి అవార్డు
- ఉత్తమ నటులుగా షారుక్ ఖాన్, విక్రాంత్ మస్సే
- ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ
- ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి
- బలగం పాటకు ఉత్తమ గేయరచయిత అవార్డు

**న్యూఢిల్లీ,ఆగస్టు 01ఆంధ్ర ప్రగతి** 2023 స.రానికి సంబంధించిన 71వ జాతీయ చలన చిత్ర అవార్డులను కేంద్రం ప్రకటించింది. ఈ అవార్డుల జ్యూరీ కమిటీ- శుక్రవారం కేంద్ర సమాచారం, ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌కు నివేదికను అందజేసింది. మొత్తం 15 విభాగాల్లో అవార్డులను జ్యూరీ ప్రకటించింది. ఇక జాతీయ ఉత్తమ చిత్రంగా '12 త్ ఫెయిల్'కు అవార్డు దక్కింది. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును ఇద్దరు నటులు పంచు కోవడం విశేషం. షారుక్ ఖాన్ (జవాన్), విక్రాంత్ మస్సే (12క్లాస్ ఫెయిల్)లు ఉత్తమ నటుడి అవార్డుకు ఎంపికయ్యారు. ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ (మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే - హిందీ) అవార్డుకు ఎంపికైంది. ఉత్తమ దర్శకుడి అవార్డు 'ది కేరళ స్టోరీ' మిగతా2లో...

# గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం

## సిఎం శర్మతో టిటిడి ఛైర్మన్ భేటీ



**తిరుమల,ఆగస్టు 01ఆంధ్ర ప్రగతి** అస్సాం రాజధాని గౌహతిలో శ్రీవారి ఆలయం నిర్మించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం చర్యలు చేపట్టింది. ఈ మేరకు అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మతో తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు శుక్రవారం భేటీ-అయ్యారు. గువాహటిలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి సంబంధించి పలు కీలక అంశాలపై సీఎంతో తితిదే ఛైర్మన్ చర్చించారు. ఆలయ నిర్మాణానికి మిగతా2లో...





## 2028 డిసెంబర్ నాటికి

# స్టీల్ ప్లాంట్ పూర్తి

- రూ.3,800 కోట్లతో
- హంద్రీవా పనులు చేపట్టాం
- త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్
- నిర్మాణ పనులు
- 2028 డిసెంబర్ నాటికి
- స్టీల్ ప్లాంట్ తొలిదశ పూర్తి
- దేశంలో అత్యధికంగా
- పెన్షన్లు ఇస్తున్నది మన రాష్ట్రమే
- గూడెం చెరువులో పెన్షన్లు
- అందచేసిన సిఎం చంద్రబాబు

**కడప,ఆగస్టు 01ఆంధ్ర ప్రగతి** హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టామని ఎపి సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి ఎన్టీఆర్ ఆలోచన నుంచే రాయలసీమకు సాగునీటి ప్రాజెక్టులు నిర్మించబడ్డాయని అన్నారు. వైఎస్సార్ కడప జిల్లా జమ్మలమడుగు నియోజకవర్గం లోని గూడెం చెరువులో చేనేత కార్మికురాలు అలివేలమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు సీఎం పింఛను అందజేశారు. కుటుంబసభ్యులతో మాట్లాడి వారి బాగోగులు తెలుసుకున్నారు. అనంతరం ప్రజావేదిక వరకు సీఎం ఆటోలో వెళ్లారు. అక్కడ నిర్వహించిన సభలో చంద్రబాబు మాట్లాడారు. రూ.3,800 కోట్లతో హంద్రీవా పనులు చేపట్టామని, త్వరలోనే హంద్రీనీవా పనులు పూర్తి చేసి చెరువులన్నీ నింపుతాం అని తెలియజేశారు. సముద్రంలోకి వెళ్లే నీటిని వాడుకుంటే కరువు అనేదే ఉండదని, రాయలసీమకు పరిశ్రమలు రావాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఉపాధి కోసం యువత వేరే ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం రాకూడదని, త్వరలోనే కడప స్టీల్ ప్లాంట్ నిర్మాణ పనులు జరుగుతాయని హామీ ఇచ్చారు. 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్ తొలిదశ పనులు పూర్తి

## ఉపరాష్ట్రపతి ఎన్నికకు

# షెడ్యూల్ విడుదల

- 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ
- నామినేషన్లు దాఖలుకు ఆగస్టు 21 చివరితేదీ
- సెప్టెంబర్ 9న ఎన్నిక...అదేరోజు ఫలితం ప్రకటన




**న్యూఢిల్లీ,ఆగస్టు 01ఆంధ్ర ప్రగతి** జగదీప్ ధన్‌ఖడ్ రాజీనామాతో ఖాళీగా ఉన్న ఉపరాష్ట్రపతి పదవికి ఎన్నికల సంఘం కసరత్తు మొదలు పెట్టింది. నూతన ఉప రాష్ట్రపతి ఎన్నిక కోసం శుక్రవారం షెడ్యూల్ విడుదలైంది. సెప్టెంబర్ 9న ఆ ఎన్నిక జరగనుందని కేంద్ర ఎన్నికల సంఘం వెల్లడించింది. జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా మిగతా2లో...

## ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి

# ఆధారాలు

### ఇసిపై విపక్షనేత రాహుల్ గాంధీ విమర్శలు



**న్యూఢిల్లీఆగస్టు 01ఆంధ్ర ప్రగతి** ఎన్నికల సంఘంపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంఘం ఓట్లను చోరీ చేస్తోందని ఆయన ఆరోపించారు. ఆ అక్రమాలకు సంబంధించి పూర్తి ఆధారాలు న్నాయని అన్నారు. ఈ ఓట్ల చోరీ అక్రమాలను తీవ్రంగా పరిగణిస్తున్నామని.. బిజెపి కోసం ఇసి ఓట్లను




## రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు

రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు




## గుజరాత్‌లో పర్యటించిన

## ఒమర్ అబ్దుల్లా

## ఏపీ పోలీస్ కానిస్టేబుల్

# తుది ఫలితాల విడుదల

- ఫలితాలను విడుదల చేసిన హెూం మంత్రి అనిత, ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా
- ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఫలితాలు
- ఈ రిక్రూట్‌మెంట్‌లో భాగంగా 6,100 కానిస్టేబుల్ పోస్టుల భర్తీ



ఏపీలో పోలీసు కానిస్టేబుల్ నియామకాల తుది ఫలితాలు విడుదలయ్యాయి. రాష్ట్ర హెూం మంత్రి అనిత, ఏపీ డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా ఉదయం మంగళగిరిలోని డీజీపీ కార్యాలయంలో ఫలితాలను విడుదల చేశారు. ఏపీ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు అధికారిక వెబ్‌సైట్ https://slprb.ap.gov.in%/లో ఫలితాలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఇక, ఈ ఫలితాల్లో గండి నానాజి 168 మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచినట్లు అధికారులు ప్రకటించారు. అలాగే జి.రమ్య మాధురి 159 మార్కులతో రెండో స్థానం, మెరుగు అచ్యుతారావు 144.5 మార్కులతో మూడో స్థానంలో నిలిచారు. ఈ రిక్రూట్‌మెంట్ ద్వారా 6,100 కానిస్టేబుల్ పోస్టులను భర్తీ చేయనున్నారు.

# జగన్‌ను ఆపటం

# మీ తరం కాదు

- హోంమంత్రి శాంతిభద్రతలు చూసుకోవాలి
- విమర్శలు చేస్తూ కూర్చుంటే ఎలా..?
- మాజీమంత్రి, వైకాపా నేత అంబటి విమర్శలు



**అమరావతి,,ఆగస్టు 01ఆంధ్ర ప్రగతి** ఇచ్చిన హామీల ప్రక్రియ సంగతి మర్చిపోయి జగన్ కట్టడి కోసం పనిచేస్తున్నారని, 164 సీట్లు తెచ్చుకుని మంచి పాలన చేయాల్సిన మీరు జగన్ నామ జపం చేస్తున్నారని వైసీపీనేత, మాజీమంత్రి అంబటి రాంబాబు విమర్శించారు.. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. .. చిట్టి నాయుడు దెబ్బకు చంద్రబాబు బుర్ర కూడా పోయిందన్నారు.. జగన్ ను ఆపటం మీ తరం కాదు.. జగన్ వస్తే విపరీతంగా జనం వస్తున్నారని మీరే ప్రచారం చేస్తున్నారు.. లా అండ్ ఆర్డర్ చూసుకోవాల్సిన హోం మంత్రి ఆ పని చేయటం లేదు.. హోం మంత్రి జగన్ విషయాలు మాట్లాడటం, తిట్టే కార్యక్రమాలు మాత్రమే చేస్తుందని రాంబాబు ఫైర్ అయ్యారు.. తల్లి, చెల్లి వాటాల గురించి చెప్తుంది.. మీ కుటుంబం గురించి మాకు తెలియదా అని రాంబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. మీరు ఇష్టానుసారం పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారు.. రాజధాని, పోలవరం నిర్మాణం సంగతి మర్చి పోయారని

# ఉపరాష్ట్రపతి ఎన్నికకు షెడ్యూల్ విడుదల

(మొదటి పేజీ తరువాయి)

చేయడంతో ఈ ప్రక్రియ అనివార్యమైంది. పార్లమెంటు- వర్షాకాల సమావేశాలు ప్రారంభమైన తొలిరోజే ధన్‌ఖడ్ తన పదవిని వీడారు. ఈ నేపథ్యంలో ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. దీనిపై 7న ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేయనుంది. నామినేషన్ల దాఖలుకు చివరితేదీ ఆగస్టు 21గా ప్రకటించింది. పోలింగ్ తేదీ నాడే అంటే సెప్టెంబర్ 9నే ఫలితాలు వెల్లడి కానున్నాయి. ఉప రాష్ట్రపతి పదవికి ఎన్డీయే కూటమి.. ఎవరిని ఎంపిక చేస్తుందన్న దానిపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే రేసులో పలువురి పేర్లు తెర పైకి వచ్చాయి. బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్‌కుమార్, జేడీయూ నేత హరివంశ్ నారాయణ్ సింగ్, కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ సహా పలువురు నేతల పేర్లు ఉప రాష్ట్రపతి రేసులో ఉన్న సంగతి తెలిసిందే. పార్టీ సిద్ధాంతాలు, భావజాలానికి అనుగుణంగా వ్యవహరించే నేతకు భాజపా ఆ పదవిని అప్పగిస్తుందని సమాచారం. ఇదిలావుంటే ఆరోగ్యపరమైన కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు- రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముకు లేఖ పంపారు. 2022 ఆగస్టు 11న ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు చేపట్టిన ధన్‌ఖడ్‌కు 2027 ఆగస్టు వరకూ పదవీకాలం ఉంది. అయితే రెండేళ్ల 344 రోజులకే వైదొలిగారు. 74 ఏళ్ల ధన్‌ఖడ్ తర్వాత ఉప రాష్ట్రపతిగా ఎవరిని ఎన్నుకుంటారనే అంశంపై ఆసక్తి నెలకొంది. ఉభయ సభల్లో వివిధ ఖాళీలతో కలిపి సభ్యుల సంఖ్య ప్రస్తుతం 786గా ఉంది. మెజారిటీకి 394 మంది మద్దతు అవసరం. లోక్‌సభలో ఎన్డీయేకు 293 మంది సభ్యుల బలముంది. రాజ్యసభలో 129 మంది మద్దతుంది. మరోవైపు విపక్ష కూటమికి లోక్‌సభలో 234 మంది సభ్యులు, రాజ్యసభలో 79 మంది సభ్యుల బలముంది. మొత్తంగా ఎన్డీయేకు 422 మంది, విపక్ష కూటమికి 313 మంది అనుకూలంగా ఉన్నారు. ఇలా ఉభయ సభల్లో మెజారిటీ లేనప్పటికీ ఉప రాష్ట్రపతి ఎన్నికలో పోటీ చేసేందుకు విపక్షాలు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

# ఎన్నికల అక్రమాలపై అణుబాంబు లాంటి ఆధారాలు

(మొదటి పేజీ తరువాయి)

చోరీ చేస్తోందని మండిపడ్డారు. మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో, లోక్‌సభ ఎన్నికల్లో, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఓట్ల చోరీ జరిగిందని ధ్వజమెత్తారు. మధ్యప్రదేశ్, మహారాష్ట్రలో కొత్తగా కోటి ఓట్లు చేర్చారని పేర్కొన్నారు. ఇసి అక్రమాలపై ఆరు నెలలపాటు దర్యాప్తు చేశామన్నారు. అణుబాంబు లాంటి ఆధారాలు తమ వద్ద ఉన్నాయని.. ఆ అణుబాంబు పేలితే ఎన్నికల సంఘమే ఉండదని హెచ్చరించారు. ఇసిలో అక్రమాలకు పాల్పడిన ఏ స్థాయి అధికారినైనా, ఒకవేళ రిటైరైనా వదిలి పెట్టామని స్పష్టం చేశారు.

# గౌహతిలో శ్రీవారి ఆలయ నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించాలని ముఖ్యమంత్రిని ఆయన కోరారు. దీనికి స్పందించిన సీఎం హిమంత.. ఐదు ఎకరాల స్థలంతోపాటు ప్రభుత్వం నుంచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. తమ రాష్ట్ర రాజధానిలో తిరుమల శ్రీవారి అద్భుతమైన ఆలయం నిర్మించాలని తితిదే నిర్ణయం తీసుకోవడం ఎంతో గొప్పగా భావిస్తున్నట్లు సీఎం అన్నారు. తితిదే ఆధ్వర్యంలో నిర్మించబోయే శ్రీవారి ఆలయం ద్వారా హిందూధర్మ పరిరక్షణ, సంప్రదాయాలు, హిందుత్వ భావజాలాన్ని విస్తృతంగా ప్రచారం చేసేందుకు దోహదపడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

# గుజరాత్‌లో పర్యటించిన ఒమర్ అబ్దుల్లా

## ఈ పర్యటన ఐకమత్యాన్ని చాటిందన్న ప్రధాని

**న్యూఢిల్లీ,ఆగస్టు 01ఆంధ్ర ప్రగతి** జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా ఇటీవల గుజరాత్‌లో టూర్ చేశారు. ఈ నేపథ్యంలో సీఎం ఒమర్ అబ్దుల్లా.. సబర్మతి రివర్‌ఫ్రంట్ తో పాటు- స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ సందర్శించారు. అక్కడ దిగిన ఫోటోలను తన ఎక్స్‌లో పోస్టు చేశారు. ఆ ఫోటోలపై ప్రధాని మోదీ రియాక్ట్ అయ్యారు. సబర్మతి, స్టాచ్యూ ఆఫ్ లిబర్టీ వద్ద జమ్మూకశ్మీర్ సీఎం టూర్ చేయడం సంతోషకరమని ప్రధాని అన్నారు. అబ్దుల్లా పర్యటన ఐకమత్యాన్ని చాటుతుందన్నారు. భారతీయులు ఇతర ప్రాంతాల్లో టూర్ చేసేందుకు ఈ ఘటన ఇన్స్‌పిరేషన్‌గా నిలుస్తుందన్నారు. జమ్మూకశ్మీర్‌కు పర్యాటకం కీలకమైంది. ఇటీవల పెహల్గామ్ దాడితో ఆ రాష్ట్ర ఆదాయం తగ్గింది. ఆ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసే ఉద్దేశంతో సీఎం అబ్దుల్లా.. పర్యాటకుల్ని ఆకర్షించేందుకు గుజరాత్ టూర్ చేపట్టారు. ప్రధాని మోదీ తన ఫోటోలపై రియాక్ట్ కావడంతో.. సీఎం ఒమర్ అబ్దుల్లా దానికి కౌంటర్ పోస్టు చేశారు. ట్రావెల్ చేయడం వల్ల మన హద్దులు, మనసులు విస్తరిస్తాయి ప్రధాని గారు అంటూ పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌లో టూరిజం కీలకమైందని, లక్షల మందికి ఆదాయం అదే అన్నారు. అందుకే మా రాష్ట్రానికి వచ్చేలా భారతీయ పర్యాటకుల్ని ఆకట్టు-కునే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఓ టూరిజం ఈవెంట్‌లో పాల్గొనేందుకు వెళ్లిన సీఎం అబ్దుల్లా .. సబర్మతి రివర్ ఫ్రంట్ వద్ద మార్నింగ్ రన్ చేశారు. చాలా అందమైన ప్రదేశంలో వాకింగ్ చేసినట్లు- అబ్దుల్లా పేర్కొన్నారు. అటల్ ఫుట్ బ్రిడ్జ్ మీద కూడా రన్ చేసినట్లు- ఆయన చెప్పారు. తన పర్యటన సందర్భంగా గుజరాతీ టూర్ ఆపరేటర్లు, ట్రావెల్ పరిశ్రమ వాటాదారులతో ఆయన చర్చించారు. వారిలో విశ్వాసాన్ని నింపే ప్రయత్నం చేశారు.

# విజయసాయి రెడ్డి కుమార్తెకు రూ.17 కోట్ల జరిమానా



**అమరావతిఆగస్టు 01ఆంధ్ర ప్రగతి** మాజీ ఎంపీ విజయసాయిరెడ్డి కుమార్తె నేహా రెడ్డికి ఎపి హైకోర్టు షాక్ ఇచ్చింది. నేహా రెడ్డికి రూ.17 కోట్ల జరిమానా విధించింది. నేహా రెడ్డి విశాఖ బీచ్ సమీపంలో సీఆర్జెడ్ నియమాలను అతిక్రమిస్తూ అక్రమ నిర్మాణాలు చేపట్టినట్టు హైకోర్టు తేల్చింది. సముద్రతీర ప్రాంతాల్లో అనుమతులు లేకుండా చేపట్టిన ఈ నిర్మాణాలు పర్యావరణానికి హానికరంగా ఉన్నట్టు అధికార నివేదికల ద్వారా స్పష్టమైం ది. దీంతో హైకోర్టు ఆమెపై రూ.17 కోట్ల జరిమానా విధించింది. ఈ నిర్మాణాలపై పిటిషన్ దాఖలవ్వడంతో హైకోర్టు విచారణ చేపట్టి, పర్యావరణ శాఖ నివేదికల ఆధారంగా నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు తేల్చింది. దీంతో నేహా రెడ్డిపై రోజుకు రూ.1.2 లక్షల చొప్పున అంటే 1455 రోజులకు గాను మొత్తం రూ.17 కోట్ల జరిమానా విధించింది.

# 2028 డిసెంబర్ నాటికి స్టీల్ ప్లాంట్‌పూర్తి

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామని, రేపు అన్నదాత సుఖీభవ పథకం ప్రారంభిస్తున్నామని అన్నారు. ఎపి రూ. 14 వేలు, కేంద్రం రూ. 6 వేలు మొత్తంగా రైతులకు రూ. 20 వేలు ఇవ్వబోతున్నాం అని చంద్రబాబు పేర్కొన్నారు. దేశంలోనే ఎక్కువ పింఛను ఇచ్చే రాష్ట్రం ఏపీ అని సీఎం చంద్రబాబు అన్నారు. అర్హులైన వితంతువులకు సాయం చేస్తున్నామని చెప్పారు. పింఛన్ల విషయంలో మన తర్వాత తెలంగాణ, కేరళ ఉన్నాయన్నారు. పేదలకు సాయం చేస్తే కలిగే తృప్తి మరిదేంట్లోనూ రాదని చెప్పారు. ఈ సందర్భంగా జగన్, వైకాపా నేతల తీరుపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్య జరిగితే మాపై విషం చిమ్మారు. అనేక మాటలు మారుస్తూ నాపై అభాండాలు వేసి అసత్యాలు రాశారు. మహిళా ఎమ్మెల్యేపైనా దూషణలకు దిగుతున్నారు. కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి గురించి ఇష్టానుసారంగా నోరుపారేసుకున్న వ్యక్తిని మందలించాల్సింది పోయి ఇంకా రెచ్చగొట్టేలా వ్యవహరించిన వ్యక్తి జగన్. పార్టీలో ఎవరైనా తప్పు చేస్తే కట్టడి చేయాలి.. ఖండించాలి. నాయకుడే రెచ్చగొడితే ఇక కిందిస్థాయి నేతలు ఇష్టారాజ్యంగా మాట్లాడతారు. ప్రతిచోటా డ్రోన్లు పర్యవేక్షిస్తున్నాయి.. జాగ్రత్తగా ఉండాలి. మభ్యపెట్టి, మోసం చేసి ప్రజలకు అసౌకర్యం కలిగిస్తే చర్యలు తప్పవు. సాక్షి పత్రికలో వచ్చిందని నమ్మితే కుక్కతోక పట్టుకుని గోదారి ఈదినట్లేనని అన్నారు. కడప స్టీల్‌ప్లాంట్ పనులు ప్రారంభమయ్యాయి. 2028 డిసెంబర్ నాటికి తొలి దశ పనులను పూర్తిచేయాలని స్పష్టంగా ఆదేశాలిచ్చా. స్టీల్‌ప్లాంట్‌తో జమ్మలమడుగు ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. మంచి కార్యక్రమాన్ని చెడగొట్టడం.. పడగొట్టడం ఈజీ.. నిలబెట్టడమే కష్టం. వైకాపా హయాంలో ఐదేళ్ల పాటు- విధ్వంసం చేశారు.. కేంద్ర పథకాలను నిలిపివేశారు. తల్లికి వందనం హామీని నిలబెట్టుకున్నాం.. ఏడుగురు పిల్లలున్నా ఇచ్చాం. అమెరికాకు గ్రాండ్ క్యానియన్‌లా మనకు గండికోట ఉంది. దాన్ని ఆకర్షణీయ ప్రాంతంగా తయారు చేస్తాం. అక్కడ రూ.85కోట్లతో పనులు ప్రారంభిస్తాం. శ్రీకృష్ణదేవరాయల విగ్రహం ఏర్పాటు- చేస్తాం. గతంలో గండికోట ప్రాజెక్టును ఎన్టీఆర్ ప్రారంభిస్తే నేను పూర్తిచేశా. హంద్రీనీవా లైనింగ్ పనులు, చెరువుల మరమ్మతులు చేపట్టాం. 2024 ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి ఏడు సీట్లు గెలిచాం. వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లాలో పదికి పది సీట్లు- గెలిపించేందుకు ఇక్కడి ప్రజలు సిద్ధంగా ఉన్నారని చంద్రబాబు అన్నారు. మంత్రి సవిత, ఎ÷-మెల్యేలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జాతీయ ఉత్తమ చలనచిత్ర అవార్డుల ప్రకటన

(మొదటి పేజీ తరువాయి)

డైరెక్టర్ సుదీప్తో సేన్‌ను వరించింది.జాతీయ అవార్డుల్లో తెలుగు సినిమా సత్తా చాటింది. ఉత్తమ తెలుగు చిత్రంగా ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి దర్శకత్వంలో నందమూరి బాలకృష్ణ నటించిన 'భగవంత్ కేసరీ'కి అవార్డు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ)లో హన్-మాన్ చిత్రం అవార్డు అందుకోగా.. ఉత్తమ గేయ రచయితగా కాసర్ల శ్యామ్ (బలగం) అవార్డు దక్కించుకున్నాడు. ఇక హన్-మాన్ చిత్రానికి యాక్షన్ డైరెక్టర్స్‌గా నందు, పృథ్వీ పని చేశారు. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్‌కు జాతీయ అవార్డు దక్కింది. ఇక ఉత్తమ స్క్రీన్ ప్లే అవార్డును సాయి రాజేశ్ , నీలమ్ (బేబీ తెలుగు), రామ్ కుమార్, బాలకృష్ణన్ (పార్కింగ్ - తమిళం) అందుకున్నారు. ఉత్తమ నేపథ్య గాయకుడు పీవీయన్‌యస్ రోహిత్ (బేబీ), ఉత్తమ బాల నటు-డు/నటి అవార్డును సుకృతి వేణి (సుకుమార్ కుమార్తె - గాంధీ తాత చెట్టు- - తెలుగు), కబీర్ కందరే (జిప్సీ మరాఠీ), త్రిష, శ్రీనివాస్, భార్గవ్ (నాల్ 2- మరాఠీ) అందుకోవడం విశేషం. భగవంత్ కేసరి' అవార్డు దక్కించుకుంది. ఆ చిత్రంలో హీరోగా నటించిన నందమూరి బాలకృష్ణ ఈ పురస్కారంపై స్పందించారు. భగవంత్ కేసరి' 71వ జాతీయ చలన చిత్ర పురస్కారాల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా ఎంపికవడం ఎంతో గర్వకారణం. ఈ గౌరవం మా చిత్ర బృందానికే చెందుతుంది. నిర్మాతలు సాహు గారపాటి, హరీశ్ పెద్ది, ఈ కథను అద్భుతంగా ఆవిష్క రించిన దర్శకుడు అనిల్ రావిపూడి, నటులు, సాంకే తిక నిపుణులు.. ఇలా అందరి కృషి వల్లే ఈ విజయం సాధ్యమైంది. జాతీయ అవార్డుల జ్యూరీకి నా హృద యపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. ఇతర విజేతలకు అభినందనలు. వారి ప్రతిభ భారతీయ సినీ రంగాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తుంది. ఈ గుర్తింపు మాకు మరింత స్ఫూర్తినిస్తూ.. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాలను తాకే శక్తిమంతమైన కథలను అందించాలన్న మా తపనను రెట్టింపు చేస్తోందని పేర్కొన్నారు. మా సినిమా 'హను-మాన్' రెండు కేటగిరీల్లో (యానిమేషన్- వీఎఫ్ఎక్స్, యాక్షన్ కొరియోగ్రఫీ) అవార్డులు దక్కించుకోవడం ఆనందంగా ఉంది. వీఎఫ్ఎక్స్ సూపర్‌వైజర్ వెంకట్‌కుమార్, స్టంట్ మాస్టర్స్ నందు, పృథ్వీలకు శుభాకాంక్షలు అంటూ దర్శకుడు ప్రశాంత్ వర్మ తెలిపా రు. ముఖ్యమైన విభాగాల్లో (బెస్ట్ స్క్రీన్‌ప్లే, బెస్ట్ మేల్ సింగ్) 'బేబీ' సినిమా అవార్డులు దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఇది నా కెరీర్‌కు కీలకం. ఎందుకంటే స్క్రీన్‌ప్లేకు పురస్కారం దక్కడం మామూలు విషయం కాదు. నిర్మాత ఎస్కేఎన్ నన్ను నమ్మకపోతే ఈ సినిమా సాధ్యమై ఉండేది కాదని దర్శకుడు సాయి రాజేశ్ అన్నారు.

# జగన్‌ను ఆపటం మీ తరం కాదు

(మొదటి పేజీ తరువాయి)

మండిపడ్డారు.. తమ మంత్రి వర్గంలో ఉన్నవాళ్ళు జైళ్లకు పంపుతు న్నారు.. అయితే ఏమవుతుంది.. రేపు మావాళ్ళు అధికారంలోకి వచ్చాక మా వాళ్ళు ఇదే చేయమంటారు కదా..? అన్నారు.. కొంతమంది ఐపీఎస్ అధికారులపై టీ-డీపీ అధికారంలోకి అక్రమ కేసులు పెట్టిందని.. మీరేమీ అతీతులు కాదన్నారు. రాజకీయంగా మమ్మల్ని అణగ దొక్కాలని చూస్తే ఊరుకునేది లేదని.. నిబం ధనల ప్రకారం పనిచేయాలని సూచించారు.. లోకేష్ ఇప్పుడు హై క్యాష్.. అధికారం మూన్నాళ్ళ ముచ్చట అని తెలుసుకోవాలన్నారు.. ప్రసన్న కుమార్ రెడ్డి ఒక మహిళను ఇష్టానుసారం మాట్లాడారని మీ అభియోగం.. ఆయన మీద కేసులు పెట్టారు కదా.. ఎందుకు దాడి చేశారు.. మా నాయకుడ్ని మేం పరమర్శకు తప్పేంటి. వాళ్ళు నేరారోపణ చేయబడిన వ్యక్తులు తప్ప నేరస్తులు కాదు.. ఆ లెక్కకు వస్తే చంద్రబాబు కూడా జైళ్లో ఉన్నారు.. చిట్టినాయుడు పిట్ట కథలు గతంలో పర్యటనల సందర్భంగా చాలా విన్నాం.. ఈశ్వర్ కు వీళ్లకు జరిగిన లావాదేవీలపై సెటిల్మెంట్ కోసం సింగపూర్ వెళ్ళారు.. డౌట్ ఉంటే కనుక్కోవాలి.. డిస్టిల్లరి కంపెనీ లు ఏమి కొనుక్కుంటే ఎవరికి సంబంధం.. కట్టు-కదలతో వైసీపీ వాళ్లను వేధిస్తున్నారు.. పిన్నెల్లి రామకృష్ణారెడ్డి జైలులో ఉన్న సమయంలో ప్రజాధారణకు ఇప్పుడు ఉన్న ప్రజాదరణకు చాలా తేడా ఉంది.. జగన్ పర్యటనల సమయంలో జనం వచ్చిన విజువల్స్ చూపించాల్సిన అవసరం లేదు.. విజువల్స్ మార్ఫింగ్ చేయాల్సిన దుస్తితి మాకు లేదు.. జనం రాకపోతే అసలు లాఠీఛార్జ్ ఎందుకు చేశారు.. హోం మంత్రి గారు సమాధానం చెప్పాలి.. వాళ్ళు ఎంత కట్టడి చేస్తే అంత జనం వస్తున్నారు.. చంద్రబాబు మా తోకలు కట్ చేయటం కాదు.. మా తోకలు జనం కట్ చేశారు.. మీ తోకలు కట్ చేయకుండా చూసుకోండి.. మీరు ఎన్ని ప్రయత్నాలు చేసినా జగన్ మీద ఎన్ని మాటలు చెప్పినా నమ్మరు.. గతంలో వైఎస్ మీద ఇప్పుడు జగన్ మీద వ్యక్తిత్వ హననం చేయాలని చూస్తున్నారు.. టీ-డీపీ హయాంలో మామీద పెట్టిన కేసులు ఒక్కటి నిలబడ్డా నన్ను అడగండి.. ఒక్క కేసు కూడా నిలబడదు.. అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.

# రాహుల్‌ది భారత్ వ్యతిరేక భాష

## ఎవరిమెప్పుకోసం ఈ విపరీత వ్యాఖ్యలు

## రాహుల్ తీరుపై మండిపడ్డ కేంద్రమంత్రి కిరణ్ రిజిజు

**న్యూఢిల్లీ,ఆగస్టు 01 (రిపబ్లిక్ న్యూస్):** రాహుల్ భారత్ వ్యతిరేక భాషను ఉపయోగించి ఎన్నికల సంస్థను కించపరిచారని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఆరోపించారు. దేశ ఆర్థిక స్థితిని 'డెడ్ ఎకానమీ'గా అభివర్ణించడాన్ని ప్రతిపక్ష సభ్యులే వ్యతిరేకిస్తున్నారన్నారు. ఆయన ఎవరి మెప్పు కోసం ఇలాంటి విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారో తెలియదని అన్నారు. భాజపా కోసం ఈసీ ఓట్ల చోరీకి పాల్పడుతోందని.. దాన్ని రుజువు చేసేందుకు తమ వద్ద అణు బాంబు లాంటి ఆధారాలున్నాయని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి కిరణ్ రిజిజు తీవ్రంగా స్పందించారు. ప్రతిపక్షంలోని నాయకులే రాహుల్ ఉపయోగించిన భాషను వ్యతిరేకిస్తున్నారు. దేశ ఆర్థిక స్థితిని డెడ్ ఎకానమీగా మీరెలా చెప్పగలరని ప్రశ్నిస్తున్నారు. రాహుల్ చిన్న పిల్లాడు కాదని, ప్రతిపక్షనాయకుడి హోదాకు తగ్గట్టుగా వ్యవహరించాలని రిజిజు సూచించారు. అధికారులను బెదిరించడం, దేశానికి వ్యతిరేకంగా మాట్లాడటం సరికాదన్నారు. ఉద్దేశపూర్వకంగా పార్లమెంటు కార్యకలాపాలను అడ్డుకోవడం వల్ల అంతిమంగా ఓడిపోయేది ప్రతిపక్ష ఎంపీలే అని రిజిజు వ్యాఖ్యానించారు. 'ప్రతిపక్షం సభను పనిచేయనివ్వడం లేదు. ప్రజల సమస్యలను లేవనెత్తలేని ఎంపీలకు అధిక నష్టం జరుగుతుందని అన్నారు. చర్చలు పార్లమెంటరీ నియమాల ప్రకారం జరగాలని లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ డిప్యూటీ-ఛైర్మన్ ఇద్దరూ స్పష్టం చేశారని రిజిజు అన్నారు.ప్రతిపక్ష నేత దేశానికి హాని కలిగించే ప్రమాదకరమైన ఆట ఆడుతున్నారని మండిపడ్డారు.



# ప్రజాసేవే కూటమి ప్రభుత్వ ధ్యేయం సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమలో పాల్గొన్న ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి మంత్రి జనార్ధన్ రెడ్డి





**బైరెడ్డిపల్లి ఆగస్టు 01ఆంధ్ర ప్రగతి** !బైరెడ్డిపల్లి గ్రామపంచాయతీ నందు సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటి కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఏ అమర్నాథ్ రెడ్డి మరియు రోడ్డు మరియు భవనాల శాఖ మంత్రి జనార్దన్ రెడ్డి మండల ప్రజలతో మమేకమై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురించి సూపర్ సిక్స్ పథకాల గురించి సవివరంగా ప్రజలకు తెలియజేశారు. పెన్షన్ల ఒకటవ తేదిన అందరికీ పంచుతున్నమన్నారు,మన గౌరవ ముఖ్యమంత్రి ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను తీసుకెళ్లే విధంగా ప్రత్యేక ప్రణాళికలను రూపొందించారన్నారు,కూటమి ప్రభుత్వం ప్రతిఒక్క కుటుంబానికి విద్య,వైద్యం, ఉపాధి అందేవిధంగా చొరవ చూపిస్తుందన్నారు,ఆగస్టు 15వ తేది నుండి ఉచిత బస్సు ప్రయాణాన్ని రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభిస్తాం అని ప్రజలకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బైరెడ్డి పల్లి తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు కిషోర్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి సుబ్రమణ్యం శెట్టి,యూత్ లీడర్ ఆలూరు రాజేష్,మండల నాయకులు మరియు బూత్ కన్వీనర్లు,కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రభ
తెలుగు దినపత్రిక
శనివారం 2 ఆగస్టు 2025

# బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్న జిల్లా కలెక్టర్.

## గోపాల్ నగర్ లో పెన్షన్లు పంపిణీ చేసిన కలెక్టర్.

## పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి. -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.





**ఆంధ్ర ప్రభ నంద్యాల, ఆగస్టు 01:** రాష్ట్ర ప్రభుత్వం పేదల బతుకుల్లో వెలుగులు నింపేలా పీ4 విధానాన్ని అమలు చేస్తోందని పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ నంద్యాల పట్టణంలోని 15, వ వార్డు గోపాల్ నగర్ లో అవ్వ తాతలకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి... ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో భాగంగా నంద్యాల పట్టణంలోని గోపాల్ నగర్ 15,వ వార్డులో నివాసముంటున్న 75 సంవత్సరాల ఒంటరి మహిళకు కలెక్టర్ 4, వేల రూపాయల పెన్షన్ అందజేస్తూ వారి ఇంటిని సందర్శించారు.

తులసమ్మ కుటుంబ పేదపరిస్థితిని చూసి జిల్లా కలెక్టర్ చలించిపోయి ఆమె కుటుంబాన్ని దత్తత తీసుకుంటున్నట్లు తులసమ్మకు తెలిపారు. గతంలో చెంచుగూడెంలోని నెమలికుంటలో జిల్లా కలెక్టర్ 29 బంగారు కుటుంబాలను దత్తత తీసుకున్నారు. నేడు గోపాల్ నగర్ లోని తులసమ్మ కుటుంబాన్ని దత్తత తీసుకొని ఈ 30 బంగారుకుటుంబాలకు జీవనోపాధి, మరియు ఆరోగ్య విషయాలు, వారిపిల్లల చదువులు, ఇతర అవసరాలను అడిగి తెలుసుకొని వారికి వంట సామానులు, దోమతెరలు, బెడ్ సీట్లు అందజేశారు. బంగారు కుటుంబాలను అన్ని విధాల ఆదుకొని సహాయ సహకారాలు అందజేస్తామన్నారు.

పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని జిల్లాలోని మరింత మంది మార్గదర్శకులు నిరుపేద కుటుంబాలను దత్తత తీసుకొని వారి ఉన్నతికి కృషి చేయాలని కలెక్టర్ ఆకాంక్షించారు.

# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఫరూక్.







**ఆంధ్ర ప్రభ నంద్యాల రూరల్ ఆగస్టు 01:** నంద్యాల మండలం అయ్యలూరు గ్రామంలో ... అయ్యలూరు గ్రామ టిడిపి ఇంచార్జి , మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర రెడ్డి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో.. అయ్యలూరు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు స్వయంగా పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు .ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు. అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని నేడు మా అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేసామని అన్నారు. అలాగే నంద్యాలలో పింఛన్ పొందుతున్న భర్త చనిపోయిన వారికి ఈరోజు వారి భార్యలకు నూతన పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో, అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ అధికారులకు , టిడిపి నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ప్రజలకు అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.


ఈ కార్యక్రమంలో కె .ప్రతాప్ రెడ్డి , శ్రీలం రాయపు రెడ్డి , హుస్సేన్ వలి , మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ వీరభద్రుడు, జిలాని, అజీమ్, ఆసిఫ్, సర్పంచు ఓబులేసు , వరుణ్, మాజీ సర్పంచ్ తప్పేట శీను, నంద్యాల మండల టిడిపి కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కెసి కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాస్, మిద్దె హుస్సేన్, మరియు టిడిపి నేతలు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత..!

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ శ్రీమతి పద్మావతి.

**ఆంధ్ర ప్రభ నంద్యాల ఆగస్టు 01:** శుక్రవారం నాడు నంద్యాల జిల్లా కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్లో ఉదయం జరిగినటువంటి బాలల సమస్యలు, విద్యాహక్కు చట్టం 2009 , బాలల న్యాయ చట్టం 2015, ఫోక్సో చట్టం 2012 మరియు బాలల హక్కుల చట్టం 2005 పై జిల్లా స్థాయి అధికారులు, మండల స్థాయి విద్యాశాఖఅధికారులు, ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి , స్త్రీ సంక్షేమ శాఖ, పోలీస్ శాఖ అధికారులతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు శ్రీమతి బి.పద్మావతి గారు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ , గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ , ప్రైవేట్, గవర్నమెంట్ స్కూల్ హెడ్మాస్టర్లు, మండల విద్యాధికారులు, గవర్నమెంట్ %ఽ% ప్రైవేట్ ఇంటర్మీడియట్ కాలేజీలు యాజమాన్యాలు పాల్గొన్నారు. శ్రీమతి పద్మావతి మాట్లాడుతూ ప్రతి ప్రభుత్వ , ప్రైవేట్ స్కూళ్లలో ప్రహరీ క్లబ్బులు, చిల్డ్రన్స్ కమిటీలు , కంప్లైంట్ బాక్స్లు, ఈగల్ క్లబ్స్, ఆంటీ ర్యాగింగ్ కమిటీస్ , ప్రొటెక్షన్ కమిటీ, యువ, శక్తి కమిటీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. 1986లో బాలల హక్కుల కోసం 188 దేశాలు సభ్య దేశాలు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీలో యు ఎన్ సి ఆర్ సి డిక్లరేషన్ ఆమోదించారు. అందులో మన భారతదేశం కూడా పిల్లల హక్కులకు భంగం వాటిల్లకుండా , వారి పరిరక్షణ, శ్రేయస్సు , భద్రత రక్షణ %ఽ% సంరక్షణను కాపాడుతామని యు ఎన్ సి ఆర్ సి డిక్లరేషన్ ఆమోదించడం జరిగింది మొట్టమొదటిగా 2000 సంవత్సరంలో బాలల న్యాయ చట్ట అమల్లోకి రావడం అయినది. ఈ చట్ట ప్రకారం 18 సంవత్సరాల లోపు బాల బాలికల హక్కుల పరిరక్షణకు మరియురక్షణ సంరక్షణకు ప్రభుత్వ సంస్థలు , ప్రైవేట్ సంస్థలు కృషి చేయాలని ఆదేశించారు. అలాగే జిల్లాలోని అనాధ పిల్లలు తల్లిదండ్రులు చనిపోయిన పిల్లలు పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని వారికి ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని తెలిపారు. ఎన్సీపీ సీఆర్ మార్గదర్శకాలను అనుసరించి బాలల సంరక్షణ , పరిరక్షణను చూడాలని సాంఘిక, వెనకబడిన తరగతుల, గిరిజన హాస్టలు ఎన్సిపి సి ర్ మార్గదర్శకాలు పాటించాలని అందులో భాగంగా బనగానపల్లి లోని పాతబడిన వెనుకబడిన తరగతుల వెల్ఫేర్ రెసిడెన్షియల్ హాస్టల్ ను వారంలోపు అక్కడి నుంచి మార్చాలని ఆదేశించారు. మధ్యాహ్నం బాల్య వివాహాలు , ఆరోగ్య మరియు పౌష్టికాహారం మరియు బాలల సమస్యలపై డిఎంహెచ్వో, సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతుల సంక్షేమం , గిరిజన సంక్షేమ అధికారులు, సిడిపిఓ లు, జిల్లా బాలల సంరక్షణ విభాగము, ఫన్ స్టాప్ సెంటర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర



బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు శ్రీమతి బి.పద్మావతి గారు మాట్లాడుతూ ఫోక్సో బాధితులకు హాస్పిటల్లో ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలో బాల్య వివాహాలు కట్టడి చేయడం ప్రతి ఒక్కరు బాధ్యతని తెలిపారు. గ్రామస్థాయిలో బాల్య వివాహాలు నిషేధ మరియు పర్యవేక్షణ కమిటీలు తప్పనిసరిగా ఏర్పాటుచేసి బాల్య వివాహాలు లేని జిల్లాగా %ఽ% బాలల స్నేహపూరిత జిల్లాగా మార్చాలని తెలిపారు. అలాగే ఎక్కడైనా అనాధ పిల్లలు పిల్లలు ఉన్నట్లయితే వెంటనే జిల్లాలోని బాలల సంరక్షణ విభాగానికి తెలపాలని వారి ద్వారా పిల్లలకు స్పాన్సర్షిప్ కింద నెలకు 4000 రూపాయలు అందుతాయని తెలిపారు. అలాగే ప్రతి గవర్నమెంటు ,ప్రైవేటు, చైల్డ్ కేర్ ఇన్స్టిట్యూషన్స్ లో పిల్లలకు హెల్త్ కార్డ్స్ ఇష్యూ చేయాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో. ఈ కార్యక్రమంలో అదనపు సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ , డీఈవో , స్త్రీ శిశు సంక్షేమ %ఽ% సాధికారత అధికారిని శ్రీమతి లీలావతి దేవి, డిసిపిఓ స్వప్న ప్రియదర్శిని, సోషల్ వెల్ఫేర్ డిడి చింతామణి , సిడిపిఓ లు పాల్గొన్నారు.

# తల్లి మందలించిందని ఆత్మహత్య చేసుకోవడానికి ప్రయత్నించిన బాలుడిని రక్షించిన బండిఆత్మకూరు పోలీసులు.



**ఆంధ్ర ప్రభ బండి ఆత్మకూరు ఆగస్టు 01:** బండి ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ జగన్ మోహన్ పరమటూరు మరియు సంతజూటూరు గ్రామ సందర్శన నిమిత్తం వెళుతూ ఉండగా పరమటూరు గ్రామ సమీపంలోని పిక్ ఆఫ్ ఆనకట్ట వద్ద చేపలు పట్టడానికి వచ్చిన కొంతమంది వ్యక్తులు ఒక చిన్న పిల్లవాడు ఆనకట్టపై అనుమానాస్పదంగా సంచరించుచున్నాడని సబ్ ఇన్స్పెక్టర్ కి సమాచారం అందించడంతో రాబడిన సమాచారం మేరకు సబ్ ఇన్స్పెక్టర్ గారు అప్రమత్తమై వెంటనే ఆనకట్ట వద్దకు చేరుకొని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించిన బాలుడిని రక్షించడం జరిగింది.

అనంతరం సబ్ ఇన్స్పెక్టర్ సదరు బాలుడిని విచారించగా తన పేరు బద్రి అని కడమలకాల్వ గ్రామమని తండ్రి శివలింగం చనిపోయినాడని ,ఈర్నపాడు పాఠశాల నందు ఆరో తరగతి చదువుతున్నాడని, తల్లి స్కూల్ కి వెళ్ళమని గట్టిగా మందలించడంతో చనిపోదామని పరమటూరు పిక్ అప్ ఆనకట్ట వద్దకి వచ్చి చనిపోవాలనుకున్నానని తెల్పడం జరిగింది. అనంతరం సదరు గ్రామంలోని వారికి సమాచారం అందించి తల్లి కూలిపనికి వెళ్లడంతో పిల్లవాడిని వారి బంధువులకి అప్పగించడం జరిగింది.

# హజ్ యాత్ర -2026 కు దరఖాస్తు గడువు పెంపు.

## ఆగస్టు 7 వ తేదీ వరకు ఆన్ లైన్ దరఖాస్తు పొడిగింపు.

## ఏపీ మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.



**ఆంధ్ర ప్రభ అమరావతి ఆగస్టు 01:** హజ్ యాత్ర కోసం హజ్ కమిటీ ఆఫ్ ఇండియా హజ్-2026 కు ఆన్లైన్ దరఖాస్తు నమోదు గడువు ను ఆగస్టు 7 వ తేదీ వరకు పొడిగించినట్లు రాష్ట్ర మైనారిటీ సంక్షేమ, న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అమరావతిలో గురువారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. హజ్ యాత్ర కోసం దరఖాస్తులు అన్నీ ఆన్లైన్ ద్వారా మాత్రమే స్వీకరించడం కోసం కేంద్రహజ్ కమిటీ దేశవ్యాప్త ప్రకటన చేయడం జరిగిందని తెలిపారు. హజ్ దరఖాస్తుల ఫారమ్లను పూరించడానికి కేంద్ర హజ్ కమిటీ మొదట జులై 31వ తేదీ వరకు గడువు నిర్ణయించిందన్నారు. హజ్ కు వెళ్లాలనుకొని గడువులోగా ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులను పూరించని ఆంధ్రప్రదేశ్ కు చెందిన యాత్రికులంతా ఆగష్టు 7వ తేదీ వరకు గడువు పెంపు సౌలభ్యంతో విజయవాడ ఎంబార్కేషన్ సెంటర్ ను మొదటి ప్రాధాన్యతగా ఎంచుకొని దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ముఖ్యంగా ఇప్పటికే హజ్ -2026 కు దరఖాస్తు చేసుకున్న యాత్రికులందరూ కూడా ఎంబార్కేషన్ కేంద్రాల ప్రాధాన్యతలో మార్పు చేసుకుని విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవాలని సూచించారు. విజయవాడ ఎంబార్కేషన్ కేంద్రం నుంచి హజ్ కు వెళ్లే యాత్రికులకు కూటమి ప్రభుత్వం మంజూరు చేసే రూ. లక్ష ఆర్థిక సాయాన్ని యాత్రికులు సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా విజయవాడ కేంద్రం కు మొదటి ప్రాధాన్యత ఇచ్చి హజ్ యాత్రికులు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకోవాలని మంత్రి కోరారు. ఇకపైన గడువు పొడిగింపు ఉండదని, అందువల్ల హజ్ 2026 చేయదలచుకున్నవారు త్వరపడాలని మైనారిటీ సంక్షేమ, న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సూచించారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణి చేసిన బైరెడ్డి.



**ఆంధ్ర ప్రభ నంద్యాల జిల్లా ఆగస్టు 01:** గత వైసీపీ పాలనలో చేసిన ఆర్థిక దోపిడీ వల్ల రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉన్నా పేద రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగవద్దని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సీఎం రిలీఫ్ ఫండ్ ను వెంటనే విడుదల చేసి ఆదుకుంటున్నారని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు. నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ద్వారా మంజూరు అయిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బైరెడ్డి రాజశేఖరరెడ్డి శుక్రవారం బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బైరెడ్డి మాట్లాడుతూ పేద రోగులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో ధైర్యం ఇస్తుందన్నారు. నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల కు చెందిన దూదేకుల ఉసేనమ్మకు రూ. 1,42,136 లక్షలు, కృష్ణగిరి మండలం చిట్యాల గ్రామానికి చెందిన లక్కసాగరం జయలక్ష్మికి రూ 20,000 వేలు, అవుకు మండలం చాగలమర్రికి చెందినజెట్టి యశ్వంత్ రెడ్డికి రూ. 52,065వేలు, నందికొట్కూరు మండలం 10.బొల్లవరం గ్రామానికి చెందిన వి. లక్ష్మీదేవమ్మ రూ. 65,000 వేలు, ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన, రామసుబ్బారెడ్డికి రూ. 64,167వేల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను బాధితులకు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అందజేశారు.

# తిరుపతిలో మీడియా ప్రతినిధులకు క్యూఆర్ కోడ్ తో ప్రెస్ స్టిక్కర్లు అందజేత.




**ఆంధ్ర ప్రభ తిరుపతి ఆగస్టు 01:** తిరుపతి జిల్లా వ్యాప్తంగా ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధుల అభ్యర్థన మేరకు, తిరుపతి జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఆదేశాలపై, క్యూఆర్ కోడ్ కలిగిన ప్రత్యేక ప్రెస్ స్టిక్కర్లు మీడియా ప్రతినిధులకు అందజేయడం జరిగింది. ఈ స్టిక్కర్లను స్కాన్ చేస్తే, పాత్రికేయుల పేరు, వారు పనిచేస్తున్న మీడియా సంస్థ పేరు, డిజిగ్నేషన్, కలెక్టర్ ఇచ్చిన గుర్తింపు (అక్రిడేషన్) నంబర్ వంటి వివరాలు కనిపిస్తాయని అధికారులు తెలిపారు. ఈ ఏర్పాటుతో నకిలీగా ప్రెస్ అంటూ తిరుగుతున్నవారిని గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని అన్నారు. ప్రెస్ స్టిక్కర్లు పోలీసుల అనుమతి లేకుండా ఎవరైనా తయారు చేస్తే, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ, నిజమైన విలేకరుల హక్కులను కాపాడేలా జిల్లా ఎస్పీ చేసిన ఈ చర్య అభినందనీయమన్నారు...

## అర్హులకు ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ ఎంతో ఆసరా.

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.



**ఆంధ్ర ప్రగతి నందికొట్కూరు ఆగస్టు 01:**దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎక్కువ పెంచి అర్హులైన వృద్ధులు, ఒంటరి మహిళలు, గీత, నేత కార్మికులకు, డప్పు కళాకారులకు, దివ్యాంగులకు, ధీర్ఘకాలిక రోగులకు ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ప్రతి నెల ఒకటవ తేదీననే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్ అందిస్తూ ఆసరా నిలుస్తుందని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని 24 వ వార్డు బైరెడ్డి నగర్ లో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ఎన్ టి ఆర్ భరోసా పెన్షన్లు లబ్ధిదారులకు పంపిణి చేశారు. ఐదేళ్ల వైసీపీ జగన్ ప్రభుత్వం అర్హులైన పెన్షన్ దారులకు దశల వారిగా వెయ్యి రూపాయలు పెంచితే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దివ్యాంగుల కు ఏకంగా రూ. 3 వేలు పెంచి నెలకు రూ. 6 వేల పెన్షన్ ఇస్తున్నారని, ధీర్ఘ కాళిక రోగులు, 100 శాతం వికలత్వం ఉన్న దివ్యాంగులకు రూ. 10 వేలు, 15 వేల రూపాయల పెన్షన్ అందిస్తూ ఆ భాదిత కుటుంబాలకు టీడీపీ ప్రభుత్వం అండగా ఉంటుందని బైరెడ్డి రాజశేఖరరెడ్డి వివరించారు. అర్హులైన ఒంటరి, వితంతు మహిళలకు, వృద్ధులకు నెలకు రూ. 4 వేల పెన్షన్ ప్రతి నెల ఒకటవ తేదీననే ఇస్తూ మేమున్నాం అన్న భరోసా ఉమ్మడి ప్రభుత్వం అందిస్తుందని, మా మంచి ప్రభుత్వంకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు పెన్షన్ దారులు, వారి కుటుంబ సభ్యులు అండగా ఉండాలనీ బైరెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జోనల్ వినియోగదారుల కన్సల్టేట్ కమిటీ మెంబర్ నాగేశ్వరావు, బి ఎస్ ఎన్ ఎల్ వినియోగందారుల సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, కౌన్సిలర్ చాంద్ బాషా, నెహ్రు నగర్ శ్రీనివాసనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరం.

### మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా ఆగస్టు 01:**
విద్య వ్యాపారంగా మారిన ఈ రోజుల్లో నూటికి 95 శాతం నిరుపేద విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్నారని, ఆలాంటి నిరుపేద విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమని టీడీపీ సీనియర్ నాయకులు, మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.
శుక్రవారం నంద్యాల జిల్లా నందికొట్కూరు పట్టణంలోని బైరెడ్డి రాజశేఖరరెడ్డి నగర్ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వి.చెంచు రెడ్డి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన భోజనశాలను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా బడి పిల్లలకు బైరెడ్డి స్వయనా భోజనం వడ్డించి మాట్లాడతూ దాతల సహకారంతో తల్లితండ్రుల జ్ఞాపకార్థం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల కోసం భోజనశాల ఏర్పాటు చేయడం సంతోష కరమన్నారు. మన రాష్ట్రంలో పేద విద్యార్థుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ప్రత్యేక శ్రద్ధ వల్ల డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నారని, విద్యార్థుల కోసం ప్రతి ప్రభుత్వ పాఠశాలలో దాతల సహకారంతో ఇలాంటి భోజనశాల ఏర్పాటు చేస్తే పరిశుభ్రమైన వాతావరణంలో విద్యార్థులు భోజనం చేసి ఆరోగ్యవంతంగా ఉంటూ మంచి చదువులు చదువుకునేందుకు దోహధపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దాతలు ప్రభాకర్ రెడ్డి, నందికొట్కూరు మున్సిపల్ చైర్మన్ డి. సుధాకర్ రెడ్డి, కౌన్సిలర్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించండి.

### అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.






**ఆంధ్ర ప్రగతి నంద్యాల, ఆగస్టు 01:**
జిల్లాలో ఈనెల 15వ తేదీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా పేర్కొన్నారు.శుక్రవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో 79,వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అధికారులతో సమీక్షి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... నంద్యాల పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 79,వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటినుండే ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రజలందరిలో దేశభక్తి భావాలు పెంపొందించేలా స్వాతంత్ర్య దినోత్సవ ఏర్పాట్లను చేయాలన్నారు. కళాశాల మైదానాన్ని ఆకర్షణీయమైన రీతిలో తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకోవాలని ఆర్ అండ్ బి, ఉద్యాన శాఖ అధికారులను ఆదేశించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, సాయుధ దళాల మార్చ్ ఫాస్ట్, వేదిక, బ్యాక్ డ్రాప్, విఐపి సీటింగ్ తదితర ఏర్పాట్లపై ప్రత్యేక చొరవ చూపాలని ఆర్డీఓ, పోలీసు అధికారులను ఆదేశించారు. దేశభక్తి ఉట్టిపడేలా మూడు కల్చరల్ ప్రోగ్రాములు మాత్రమే ఏర్పాటు చేయాలని డిఇఓను ఆదేశించారు. విద్యార్థులకు నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేకంగా వాటర్ బాటిల్స్ కు స్టాల్ ఏర్పాటు చేయాలన్నారు. ఆర్డీవో మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పట్టణంలో బ్యూటిఫికేషన్ కార్యక్రమాలు చేపట్టాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించాలన్నారు.
వ్యవసాయం, డిఆర్డిఏ, హౌసింగ్, వైద్యం, డ్వామా, వ్యవసాయ అనుబంధ రంగాలు, సంక్షేమం తదితర అన్ని సంక్షేమ శాఖలు అభివృద్ధి కార్యక్రమాలపై ఏర్పాటు చేసే శకటాల ప్రదర్శనలో అత్యంత జాగ్రత్తలు తీసుకుంటూ ఆకర్షణీయంగా అందరినీ ఆకట్టుకునేలా ఉండాలన్నారు. అలాగే ఆయా శాఖలు ఎగ్జిబిషన్ స్టాల్స్ ను కూడా ఏర్పాటు చేయాలని సూచించారు. వేడుకల నిర్వహణకు సంబంధించి అధికారులకు అప్పగించిన విధులను త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లా అభివృద్ధిపై సందేశ బుక్లెట్ను సిద్ధం చేయాలన్నారు. స్వాతంత్ర్య సమరయోధులకు, జిల్లా ప్రజాప్రతినిధులకు, అధికారులకు వేర్వేరుగా సీటింగ్ ఏర్పాట్లు చేయాలని ఆర్డీఓను సూచించారు. ఆహ్వాన పత్రికలను ప్రోటోకాల్ ప్రకారం ప్రజా ప్రతినిధులకు ప్రతి ఒక్కరికి రెండు రోజులు ముందుగానే పంపేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంసాపత్రాల జారీకి జాబితాను సిద్ధం చేయాలని డిఆర్ఓ ను ఆదేశించారు.పార్కింగ్ సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ, వివిధ శాఖల జిల్లాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చందన్ అనోరెక్టెల్ ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి ఎన్ ఎండి ఫరూక్.!

### వైద్యం ఆయుర్వేదంతోనే ప్రారంభమైంది. ఆయుర్వేదం తర్వాత అల్లోపతివైద్యం వచ్చింది.

### భారతదేశం గర్వించదగ్గ వైద్యం ఆయుర్వేద.ప్రపంచదేశాల్లో ఆయుర్వేద సేవలు అందుబాటులో ఉన్నాయి.

### నాలుగువేదాల్లో ఆయుర్వేదం ఒక భాగం.ఆయుర్వేద వైద్యులు ముందుకు రావాలి..







**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 01:**
పూర్వకాలంలో వైద్యం ఆయుర్వేదంతోనే ప్రారంభం అయిందని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పేర్కొన్నారు. నంద్యాల పట్టణం సంజీవనగర్ కోదండ రామాలయం ఎదురుగా డాక్టర్ కే.పి.హరి చందన్ ఏర్పాటుచేసిన చందన్స్ అనోరెక్టెల్ ఆయుర్వేద ఆసుపత్రి మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పూర్వకాలంలో వైద్యం ఆయుర్వేద్యంతోనే ప్రారంభం అయిందన్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆయుర్వేదం తర్వాత అల్లోపతి వైద్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. భారతదేశంలో గర్వించదగ్గ వైద్యం ఆయుర్వేదం అని కొనియాడారు. ప్రపంచదేశాల్లో సైతం ప్రస్తుతం కొందరు ఆయుర్వేదం అందుబాటులోకి తెస్తున్నారని పేర్కొన్నారు. నాలుగువేదల్లో ఆయుర్వేదం ఒక భాగమన్నారు. నాల్గవ శతాబ్దంలో ఆయుర్వేదం మంచిపలితాలు ఇచ్చిందన్నారు. ఆపరేషన్స్ పితామహుడు సుశ్రుతుడు కొన్ని వైద్య పరికరాలతో ఆపరేషన్లు చేశారని గుర్తుచేశారు. సైడ్ ఎఫెక్ట్ లేని ఆయుర్వేద వైద్యం ప్రజలకు ఎంతో అవసరమన్నారు. ఆయుర్వేద వైద్యులు ముందుకువచ్చి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని పిలుపునిచ్చారు.
అనంతరం వైద్యులు హరి చందన్ మాట్లాడుతూ.. ఎన్నో దీర్ఘకాలిక వ్యాధులు ఆయుర్విద్యం తో నయం చేసుకోవచ్చున్నారు. కీళ్ల నొప్పులుచర్మ వ్యాధులు, మూత్రపిండాల్లో రాళ్ళు, కొవ్వు గడ్డలు, లూటీ, మొలలు, పిలోనిడల్ సైనసు, దీర్ఘకాలిక వ్ర ణం నరాల వాపు,చీము పట్టుట, సయాటికా వైద్య చికిత్సలతో పాటు స్టీమ్ బాత్, అగ్నికర్మ, జలగ తెరిపి,



కపింగ్ ద్వారా వైద్య సేవలు అందిస్తున్నామని అన్నారు. శనివారం ఉచిత మెడికల్ క్యాంపుతో పాటు మందులు అందిస్తున్నామని ఈ అవకాశాన్ని పట్టణ ,గ్రామీణ ప్రాంత ప్రజలు ఉపయోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యుడి తండ్రి మహేష్ కుమార్, గంగిశెట్టి విజయ్ కుమార్ , మాలేపాటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించాలి.

### జిపిఎస్ జాతీయ అధ్యక్షుడు, మాజీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్.

### తిరుపతి ప్రెస్ క్లబ్ లో గిరిజన ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్ల ఆవిష్కరణ.గిరిజన హక్కుల పరిరక్షణకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలి.

**ఆంధ్ర ప్రగతి తిరుపతి ఆగస్టు 01:**
స్వతంత్రం వచ్చి నేటికీ 78 సంవత్సరాలు కావస్తున్న కూడు గూడు లేక గిరిజనులు నానా అవస్థలు పడుతున్నారని,రాష్ట్రంలోని మైదాన ప్రాంత గిరిజనులకు రాజకీయ రిజర్వేషన్ కల్పించి, గిరిజన హక్కుల పరిరక్షణకై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని ఆ సంఘం జాతీయ అధ్యక్షుడు మాజీ ఎస్టీ కమిషన్ సభ్యులు వడిత్యా శంకర్ నాయక్ అన్నారు. శుక్రవారం తిరుపతి ప్రెస్ క్లబ్లో గిరిజన ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
దేశానికి స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు కావస్తున్న నేటికీ రాష్ట్రంలోని లక్షలాదిమంది గిరిజనులకు కనీసం కూడు గూడు నీడ లేక పరితపిస్తున్నారని, ఇప్పటికీ రేషన్ కార్డు, ఆధార్ కార్డు లేక దుర్భరమైన జీవితాలు జీవిస్తున్నారని అన్నారు. ఆధార్ కార్డు లేకపోవడం వల్ల ప్రభుత్వ సంక్షేమ పొలాలకు దూరం అవుతున్నారని అన్నారు. అంతేకాకుండా గిరిజన జాతీ అభివృద్ధికి ప్రతి ఏటా ప్రభుత్వాలు కేటాయించే కోట్లాది రూపాయలు నిధులను దారి మళ్లించకుండా వినియోగించబడాలంటే చట్టసభలలో గిరిజనుల తరపున ప్రాతినిత్యం వహించే వ్యక్తి ఉండాలన్నారు. అందుకొరకై మన హక్కుల సంరక్షణ కొరకై సంకటితంగా మనమంతా కలిసికట్టుగా ఐక్యమత్యంతో ఉద్యమించాలన్నారు.
రాష్ట్రంలోని గిరిజనులకు రాజకీయంగా మన్యం ప్రాంతాలకు పరిమితం చేయటం వలన మైదాన ప్రాంత గిరిజనులకు గత 58 సంవత్సరాలుగా జరగవలసిన అన్యాయం భారీగా జరిగిపోయిందన్నారు. ఇకనైనా మేలుకొని మన హక్కులను కాపాడుకునేందుకు కృషి చేయాలన్నారు. ఏ ప్రభుత్వం వచ్చినా ఎస్టీ జాబితాలోకి ఇతర కులాలను చేర్చే ప్రతిపాదనను తీసుకోరాటం చాలా బాధాకరంగా ఉందన్నారు. అభివృద్ధికి నోచుకోక ఇప్పటికీ దిక్కులేని స్థితిలో గిరిజన ప్రజానీకం జీవిస్తున్నారనే విషయాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గ్రహించాలన్నారు.
1962 నుండి 67 వరకు చట్టసభలకు నిర్వహించిన



ఎన్నికల్లో జిల్లాలను ఒక యూనిట్గా తీసుకొని రిజర్వేషన్ అందించడం వలన మైదాన ప్రాంతాల్లో అప్పటి ఎన్నికల్లో పాల్గొనే అవకాశం ఉండేది. మైదాన ప్రాంతాల్లో కదిరి, కావలి, మాచర్ల, జగ్గయ్యపేట నాలుగు అసెంబ్లీ స్థానాలకు రిజర్వేషన్ కల్పించి చట్టసభలో ప్రాతినిత్యం వహించారు కానీ 1967లో ప్రభుత్వ పాలన విధానాల్లో జరిగిన మార్పుల వలన జిల్లా యూనిట్ తీసుకోకుండా రాష్ట్ర యూనిట్ గా తీసుకోవడం వలన ఏజెన్సీ ప్రాంతాలకే మాత్రమే గిరిజన రిజర్వేషన్ నియోజకవర్గం పరిమితమయ్యాయి. అలా చేయడంతో గిరిజనులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు.
2026 సంవత్సరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో శాసనసభ స్థానాలు 175 నుంచి 225 పెంపునకు కొత్తగా ఏర్పాటు కానున్న ఆ నియోజకవర్గాలలో రాష్ట్ర జనాభాలో సగ భాగంగా ఉన్న మైదాన ప్రాంత గిరిజనులకు సామాజికంగా, ఆర్థిక, రాజకీయ ఉద్యోగ రంగాలలో ప్రాతినిత్యం లభించేలా మనమందరం పోరాడవలసిన సమయం ఆసన్నమైందన్నారు. జాతి భవిష్యత్తు కోసం, అభ్యున్నతి కోసం, జాతీ వెలుగు కోసం, ఉద్యమ బాట మొదలుపెట్టి ప్రజా చైతన్య యాత్ర కార్యక్రమాన్ని ప్రతి గిరిజన ప్రాంతాల్లో చేరేలా పోరాడాలన్నారు. అనంతరం రౌండ్ టేబుల్ సమావేశంలో సంఘీభావం తెలిపి ప్రజా చైతన్య యాత్ర వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, జిపిఎస్ యువజన అధ్యక్షుడు హనుమంతు నాయక్, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు ఎండి మంజు కుమార్ నాయక్, తిరుపతి జిల్లా అధ్యక్షులు తేజ నాయక్, పి శ్రీనివాసరావు,

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
శనివారం 2 ఆగస్టు 2025

# పోలీస్ ఉద్యోగం పొందడానికి యువకులకు ఆత్మకూరు టౌన్ ఇన్స్పెక్టర్ ప్రోత్సాహం.

**ఏపీ పోలీస్ ఫలితాల విడుదలలో కానిస్టేబుల్ గా నలుగురు ఎంపిక.**

**తమ సంతోషాన్ని పోలీస్ స్టేషన్ లోని ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందితో పంచుకున్న ఎంపికైన అభ్యర్థులు.**







**ఆంధ్ర ప్రగతి ఆత్మకూరు ఆగస్టు 01:**
నేడు కానిస్టేబుల్స్ పరీక్ష ఫలితాలు విడుదల అయిన సందర్భంలో ఆత్మకూర్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో మొత్తం నలుగురికి ఉద్యోగాలు రావడం జరిగింది అందులో ఇద్దరు అమ్మాయిలకు మరియు ఇద్దరు అబ్బాయిలకు జాబ్ రావడం జరిగింది. గత సంవత్సరం డిసెంబర్ నెలనందు కానిస్టేబుల్స్ నోటిఫికేషన్ రావడంతో నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా మరియు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సూచనలమేరకు ఆత్మకూరు టౌన్ నందు జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు 400 ట్రాక్ ఏర్పాటు చేసి 100 మీటర్స్ ,లాంగ్ జంప్ ఫిట్ లను ఏర్పాటు చేసి ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ సార్ తో ప్రారంభించి ఇద్దరు పీడీలను దేవానంద్ మరియు శంకర్ , మరియు జూనియర్ కాలేజ్ స్పోర్ట్స్ క్లబ్ వారి సహకారంతో కోచింగ్ ప్రతిరోజు ఇప్పించడ మైనది. ఆత్మకూర్ టౌన్ సిఐ రాము అయిన నేను ప్రతిరోజు ఉదయం 6 గంటలకు గ్రౌండ్ నందు అటెండ్ అయ్యి వారికి తగు సూచనలు సలహాలు ఇప్పించి ఫిజికల్ పరీక్ష నందు సుమారు 70 మందిపాస్ అయినారు. తర్వాత ఎగ్జామ్స్ ఎలా ప్రిపేర్ కావాలి అని ఇన్స్పెక్టర్ అవగాహన కల్పించడం జరిగింది. నేడు విడుదలైన కానిస్టేబుల్స్ ఫలితాల యందు ఆత్మకూర్ టౌన్ కి చెందిన రఫిక్ అను అబ్బాయికి ,ఆత్మకూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నల్లకాలవ గ్రామానికి చెందిన ధర్మానాయక్ అతనికి, కరివేన గ్రామం నందు శ్రీలత అను అమ్మాయికి, దుద్యాల గ్రామం నందు మలిరెడ్డి ఓబులమ్మ అను అమ్మాయికి ఉద్యోగాలు రావడం జరిగింది. వారు వారి కుటుంబ సభ్యులతో ఈరోజు సాయంత్రం ఆత్మకూర్ పోలీస్ స్టేషన్కు వచ్చి పోలీస్ స్టేషన్ కు రాగా వారి చేత కేక్ కట్ చేయించడ మైనది. ఉద్యోగం వచ్చినందుకు అందుకు కష్టపడిన ఆత్మకూరు టౌన్ సిఐ రాము కి మరియు పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు తెలియ చేయడమైనది.

# ఇది ప్రజా ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమే ప్రభుత్వ లక్ష్యం.

**మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల టీడీపీ పార్టీ పరిశీలకులు ఆలం నరసానాయుడు.**





**ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ ఆగస్టు 01:**
నంద్యాల అయ్యలూరు గ్రామంలో అయ్యలూరు టిడిపి అధ్యక్షులు, మాజీ సర్పంచ్ త్రిలింగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో సుపరిపాలన లో తొలిఅడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు పాల్గొన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి అయ్యలూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి స్థానిక ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, కూటమి ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు మరియు సాధించిన ప్రగతి అమలు గూర్చి వివరించారు
ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ , నంద్యాల రాష్ట్ర పార్టీ పరిశీలకులు, రాష్ట్ర టీడీపీ అధికారప్రతినిధి ఆలం నరసానాయుడు మాట్లాడుతూ ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రతి పేదవారి ఇంటికి ప్రభుత్వ పథకాలు అందించాలనే సంకల్పంతో పనిచేస్తుందన్నారు, ఏడాది కూటమి పాలనలో అన్ని వర్గాలవారు ఎంతో ఆనందంగా ఉన్నారని ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, విద్యార్థులు, యువతకు నేరుగా సంక్షేమ ఫలాలు అందుతుండటం తో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి ప్రజలనుండి అనూహ్య స్పందన లభిస్తుందన్నారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రంలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కె .ప్రతాప్ రెడ్డి , శ్రీలం రాయపు రెడ్డి, హుస్సేన్ వలి , మాజీ మండల వైస్ ప్రెసిడెంట్ వీరభద్రుడు, జిలాని, అజీమ్, ఆసిఫ్, సర్పంచు ఓబులేసు , వరుణ్ , మాజీ సర్పంచ్ తప్పేట శీను , నంద్యాల మండల కన్వీనర్ మునగాల విశ్వనాథరెడ్డి , కెసి కెనాల్ చైర్మన్ చాబోలు ఇలియాస్ , మిద్దె హుస్సేన్ , మరియు టిడిపి నేతలు , కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# జిల్లా సమగ్రాభివృద్ధికి సీపీఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు.

**-సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు జిల్లా కార్యదర్శి రంగనాయుడు.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 01:**
జిల్లా సమగ్రాభివృద్ధికి సీపీఐ ఆధ్వర్యంలో రాజీలేని పోరాటాలు చేస్తామని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి రంగనాయుడులు పేర్కొన్నారు. నంద్యాల సిపిఐ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, నంద్యాల పట్టణ కార్యదర్శి ప్రసాద్ లతో కలసి వారు విలేకరుల సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా రామాంజనేయులు, రంగనాయుడులు మాట్లాడుతూ జూలై 30, 31 తేదీల్లో డోన్లో జరిగిన మహాసభల్లో పలు తీర్మానాలు చేశామని వారు వివరించారు. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా కార్యదర్శిగా రంగనాయుడు సహాయ కార్యదర్శి లతోపాటు 11 మందితో కార్యవర్గాన్ని, 30 మందితో జిల్లా సమితిని ఏర్పాటు చేసినట్లు వివరించారు. నంద్యాల జిల్లా వ్యవసాయదారి జిల్లా అని కావున నంద్యాలలో వ్యవసాయ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శ్రీశైలం రిజర్వాయర్ ముంపుకు గురైన వారికి 98 జీవో ప్రకారం ఉద్యోగాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే జిల్లా సమావేశాల్లో తీర్మానించిన తీర్మానాలను వారు వివరించారు. సిద్దేశ్వర అలుగునిర్మాణం చేపట్టి తీగల వంతెనకి బదులు బ్రిడ్జి బ్యారేజ్ నిర్మించి రాయలసీమ ప్రాజెక్టులకు నికర జలాలు కేటాయించాలని, పోతిరెడ్డిపాడు నుండి గోరుకల్లు రిజర్వాయర్ వరకు ఎస్సార్ బీసీ వెంట స్లీవ్స్ ఏర్పాటు చేసి నంద్యాల జిల్లా రైతాంగానికి సాగునీరు అందించాలని, ఓర్వకల్లు ఇండస్ట్రియల్ కారిడార్ లో స్థానిక యువతకు ఉపాధి 80 శాతం ఉపాధి, ఉద్యోగం కల్పించాలని, జిల్లాలో ప్రతి పేదవాడికి పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల భాగంగా ఇంటి స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని, అలగనూరు రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు విడుదల చేసి మరమ్మత్తులు చేసి నందికొట్కూరు ప్రాంతానికి సాగునీరు, త్రాగునీరు అందించాలని, మల్యాల హంద్రీ నివా, సుజల స్రవంతి ద్వారా నందికొట్కూరు, డోన్ ప్రాంతాల్లో ఉన్న అన్ని చెరువులు నీళ్లు నింపాలని, బనగానపల్లి నియోజకవర్గం కొలిమిగుండ్ల రాంకో సిమెంట్ ఫ్యాక్టరీలో భూములు కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలి వారి కుటుంబాలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, డోన్ లో మైనింగ్ కళాశాల, హార్టికల్చర్ యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని, తెలుగు గంగ మెయిన్ కెనాల కింద రుద్రవరం, ఆళ్లగడ్డ మండలంలో 90 వేల ఎకరాలకు సబ్ కెనల్ లైనింగ్ పంటకాలువలో ఏర్పాటు చేయాలని, ఆత్మకూరు మండల సిద్ధాపురం చెరువు నుండి కాలువల ద్వారా సాగునీరు అందించాలి పంటల కాలువలు ఏర్పాటు చేయాలని, నంద్యాల ప్రాంతంలో కుందూ నది పరిహారక ప్రాంతంలో వరద కట్ట నిర్మాణం చేపట్టాలని, నందమూరి నగర్ ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని
కరోనా సందర్భంగా రద్దయిన ప్యాసింజర్ రైళ్లను పునర్దించాలి, ఎక్స్ప్రెస్ రైళ్లను బేతంచెర్ల, పాణ్యం చోట్ల ఆపాలి, కర్నూలు నుండి డోన్ మీదుగా విజయవాడ విశాఖపట్నం వరకు ఎక్స్ప్రెస్ రైలు నడపాలని, మహిళలకు రక్షణ కల్పించే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని, నంద్యాల పట్టణంలో మహిళలకు స్వయం ఉపాధికి టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ శిక్షణ కల్పించాలని, పాములపాడు మండలం బానకచెర్ల భానుముక్కల గుండాలనట్టు గ్రామ ప్రజలకు ఇల్లపట్టాలు ఇవ్వాలని, మహానంది మండలం అబ్బీపురం గ్రామ గిరిజన కాలనీకి ఐటీడీఏలో చేర్పించి మౌలిక వసతులు కల్పించాలని, ప్యాపిలి మండలంలో అగ్నిమాపకేంద్రం ఏర్పాటు చేయాలని, నందికొట్కూరు ప్రాంతంలో 30 పడకల హాస్పిటల్ ను 100 పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేయాలని తీర్మానించినట్లు వారు వివరించారు.

# వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ తీర్మానంపై క్యాబినేట్ లో చర్చించి కేంద్రాన్ని ఎప్పుడు ఒప్పిస్తారు సీఎం గారు. : ఎంవిఆర్పిఎస్

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 01:**
పాలకులు ఎన్నికలముందు ఒకమాట,గెలిచాక ఇంకోమాట ఇదే సాంప్రదాయం వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణ విషయంలో 6 దశాబ్దాలుగా అన్నీ రాజకీయ పార్టీలు కొనసాగిస్తున్నాయని ఎంవిఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయ పులికొండన్న ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాలలో ఈ రోజు పట్టణనేతలతో కలిసి మాట్లాడుతూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వాల్మీకులను వంచిస్తూనే ఉన్నారని,ఈ నయవంచనకు చరమగీతం పాడాల్సిన సమయం ఆసన్నమైందని,ఇప్పటినుండే గ్రామాల్లో ఇంకా చైతన్యం చేయవలసిన అవసరముందని,వాస్తవ విషయాలు వాల్మీకులకు వివరించవలసిన అవసరమున్నదని పులికొండన్న అభిప్రాయ పడ్డారు. ఇప్పుడున్న ముఖ్యమంత్రి ,2017 లో వాల్మీకుల ఎస్టి పునరుద్ధరణపై అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపారని,కానీ కేంద్ర సంస్థలు ఆర్ జి ఐ ఎస్ సి ఎస్ టి కమీషన్లు ఇందులో లోపలున్నాయని వెనక్కు పంపటం మళ్ళీ సవరించి పంపినా వెనక్కు రావటం ప్రభుత్వం మారటం,ఆప్రభుత్వం 2023లో 4 జిల్లాలను మాత్రమే ఎస్టి లుగా పునరుద్ధరిస్తామని చెప్పి తీర్మానం చేసి కేంద్రానికి పంపించడం ఇలా పాలకులు వాల్మీకులను వంచించటం జరుగుతూనే ఉందని,2024న మళ్ళీ ముఖ్యమంత్రిగా బాబు ప్రమాణస్వీకారం చేసినప్పటినుండి అడుగుతూనే ఉన్నాం కేంద్రపెద్దలను ఒప్పించి క్యాబినెట్లో చర్చించి ఓ కమిటీ వేసి పార్లమెంటులో ఆమోదం పొందేలా చర్యలు తీసుకోండి అంటూనే ఉన్నా,అసెంబ్లీలో ఎమ్మెల్యేలు ప్రస్తావించినా,పార్లమెంటులో ఎంపీలు మాట్లాడినా రాష్ట్ర ప్రభుత్వం ఈ విషయంలో శ్రద్ధ చూపడం లేదని ఇది ఏ మాత్రం ప్రభుత్వానికి మంచిది కాదని ఇదే వైఖరి ప్రభుత్వం కొనసాగిస్తే వాల్మీకుల్లో తీవ్ర వ్యతిరేకతను చూడవలసి వస్తుందని కనుక గౌరవ ముఖ్యమంత్రిగారు త్వరిత గతిన క్యాబినెట్లో చర్చించి కేంద్రాన్ని ఒప్పించి పార్లమెంటులో ఆమోదం పొందేలా చేస్తే వాల్మీకులు తరాలు మారినా ఫొటోలు పెట్టుకొని పూజించుకుంటారని చూచించారు .ఈ సమావేశంలో ఎంవిఆర్పిఎస్ పట్టణ నాయకులు ఓబులేసు,పరమేష్, మల్లికార్జున, మళ్ళీ,ఈశ్వరయ్య,మధు,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


పి. మహమ్మద్ రఫీ,సామాజిక కార్యకర్త ,డోన్

# మంత్రి నారా లోకేష్ ను కలిసిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి.



**ఆంధ్ర ప్రగతి అమరావతి ఆగస్టు 01:**
రాష్ట్ర విద్యా, ఐటీ, హెచ్.ఆర్.డి మరియు ఆర్.టి.జి శాఖల మంత్రి వర్యులు శ్రీ నారా లోకేష్ ని అమరావతి (ఉండవల్లి )లోని వారి స్వగృహం నందు శుక్రవారం ఉదయం శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం మండలంలో శిథిలావస్థకు చేరిన ప్రభుత్వ బిసి హాస్టల్, పాలిటెక్నిక్, ఐ.టి.ఐ కళాశాలల నందు హాస్టల్ వసతి, భోజన శాల, తరగతి గదుల మరమ్మత్తులు, మౌలిక వసతుల కల్పన, అంతర్గత రహదారుల నిర్మాణం, త్రాగునీటి సదుపాయం ఏర్పాటికై వినతి ఇచ్చారు. అలాగే శ్రీశైలం నియోజవర్గంలో యువ గళం పాదయాత్ర సందర్భంగా లోకేష్ ఆనాడు ఇచ్చిన హామీ.. ప్రతి చెంచు కుటుంబానికి ఇళు నిర్మించి అందించే అంశంపై కూడా ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ అంశాలపై మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారు. ఎమ్మెల్యే వెంట నియోజకవర్గ టిడిపి నాయకులు యుగంధర్ రెడ్డి ఉన్నారు.

# ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ చేసిన తాటికొండ బుగ్గ రాముడు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 01:**
నంద్యాల పట్టణంలోని 38వ వార్డు వై.యస్.ఆర్ నగర్ నందు రాష్ట్ర న్యాయ,మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎన్ఎండి.ఫరూక్, నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి.ఫిరోజ్, రాష్ట్ర యువ నాయకుడు.ఫయాజ్ ఆదేశాల మేరకు ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి పాల్గొన్న వార్డు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తాటికొండ బుగ్గ రాముడు. ఈ కార్యక్రమంలో బుగ్గ రాముడు మాట్లాడుతూ వార్డు నందు రెండు కొత్త పెన్షన్లు మంజూరు కావడం జరిగిందని సయ్యద్ అజీస్ ఖాతూన్,బండారు గౌరి,అనే ఇద్దరు లబ్ధిదారులకు నేరుగా ఇంటి వద్దకు వెళ్లి పెన్షన్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయలేనటువంటి కార్యక్రమం మన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పెన్షన్ పంపిణీ కార్యక్రమం ఎంత ప్రతిష్టాత్మకంగా జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. గత ఐదు సంవత్సరాలుగా వారికి పెన్షన్ లేదు అటువంటిది కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సర కాలంలోనే వారికి కొత్త పెన్షన్ మంజూరు కావడం జరిగిందని అని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వానికి మరియు న్యాయ,మైనార్టీ శాఖ మంత్రివర్యులు ఫరూక్ కి వారి కుమారులు ఫిరోజ్,ఫయాజ్ కి పెన్షన్ దారులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో తాటికొండ మహేష్ బాబు,26వ బూత్ ఇంచార్జ్ ప్రసాద్ రెడ్డి, మల్లయ్య,ధనుంజయుడు, శంకర్,జగన్ మరియు సచివాలయ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పారా సైక్లింగ్ లో అంతర్జాతీయ పతకాలు సాధించిన నంద్యాల దివ్యాంగ క్రీడాకారుడు ఆర్షద్.

**అభినందించి సత్కరించిన మంత్రి ఫరూక్.**

**థాయిలాండ్ లో జరిగిన అంతర్జాతీయ పారా సైక్లింగ్ లో 12 స్వర్ణ పతకాలు సాధించిన ఆర్షద్.**

**ప్రపంచ పారా సైక్లింగ్ ర్యాంకింగ్ లో ప్రథమ స్థానానికి చేరుకున్న అర్షద్.**



నంద్యాల కు చెందిన అంతర్జాతీయ పారా సైక్లింగ్ ఛాంపియన్ అర్షద్ ను సత్కరిస్తున్న మంత్రి ఫరూక్. చిత్రంలో జిల్లా పారాస్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, తెలుగుదేశం పార్టీ నంద్యాల అధ్యక్షులు ఖలీల్ తదితరులు.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల ఆగస్టు 01:** థాయిలాండ్ లో చియాంగ్ మయి నగరంలో జూలై నెలలో యూనియన్ సైక్లింగ్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో థాయిలాండ్ పారా సైక్లింగ్ అసోసియేషన్ నిర్వహణలో జరిగిన రెండవ లానా పారా సైక్లింగ్ కప్ ఛాంపియన్ షిప్ లో ఆదిత్య మెహతా ఫౌండేషన్ తరపున పాల్గొన్న నంద్యాల దివ్యాంగ పారా సైక్లింగ్ క్రీడాకారుడు వివిధ కేటగిరీలలో ట్రాక్ మరియు రోడ్డు సైక్లింగ్ పోటీలలో 12 బంగారు పతకాలు సాధించాడు. అర్షద్ ఈ విజయాలతో ప్రపంచ పారా సైక్లింగ్ ర్యాంకింగ్ లో ప్రథమ స్థానానికి చేరుకున్నాడు. ఈ సందర్భంగా నంద్యాల జిల్లా పారా స్పోర్ట్స్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ నిర్వహణలో రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ క్యాంప్ ఆఫీసులో జరిగిన అభినందన కార్యక్రమంలో మంత్రి ఫరూక్ అర్షద్ ను శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ అర్షద్ చిన్నతనంలో ప్రమాదంలో కాలు కోల్పోయినప్పటికీ క్రీడల పట్ల మక్కువతో వివిధ క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించడం నంద్యాలకు, రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. అర్షద్ సాధించిన విజయాలు దివ్యాంగులకు స్ఫూర్తిదాయకమన్నారు. చిన్నప్పటి నుండి అర్షద్ ను డాక్టర్ రవి కృష్ణ ప్రోత్సహించాడని అభినందించారు. రాష్ట్ర నూతన క్రీడా విధానంలో అంతర్జాతీయ పతకాలు సాధించిన క్రీడాకారులు, దివ్యాంగ క్రీడాకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించబడ్డాయని, అర్షద్ ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దగ్గరికి తీసుకువెళ్లి మంచి ఉద్యోగం రావడానికి సహకరిస్తానన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ అర్షద్ పారా సైక్లింగ్ లోనే కాకుండా, పర్వతారోహణలో మౌంట్ భగీరధి అధిరోహించాడని, అదేవిధంగా స్విమ్మింగ్, బాడీ బిల్డింగ్, వీల్ చైర్ ఫెన్సింగ్ , ఆర్చరీ వంటి క్రీడలలో కూడా రాష్ట్ర జాతీయ స్థాయిలో పతకాలు సాధించి ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచాడని అన్నారు. అర్షద్ మాట్లాడుతూ ఈనెల బెల్జియంలో జరగనున్న ప్రపంచ రోడ్డు సైక్లింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొనడానికి వెళ్తున్నానని తెలిపాడు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల అధ్యక్షుడు ఖలీల్ మనియార్, తెలుగుదేశం పార్టీ నాయకుడు జిలాని, అర్షద్ తండ్రి ఇస్మాయిల్ పాల్గొన్నారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# టైలర్ కొడుకు కానిస్టేబుల్

## సీతారామపురంగ్రామానికి చెందిన సుమంత్ కుమార్ సివిల్ కానిస్టేబుల్ గ ఎంపిక



**ఆంధ్రప్రగతి మహానంది ఆగష్టు 01:**
ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన కానిస్టేబుల్ నియామక ఫలితాలలో నంద్యాల జిల్లా మహానంది మండలంలోని సీతారామపురంగ్రామానికి చెందిన టైలర్ పెరుమాళ్ళ ఓబులేసు కుమారుడు పెరుమాళ్ళ సుమంత్ కుమార్ సివిల్ కానిస్టేబుల్గా సత్తా చాటాడు ."ప్రభుత్వ వుద్యోగం సాధించాలన్న తపనతో గత అయిదేళ్లుగా కష్టపడి సాధన చేస్తున్నా . ఒకవైపు ప్రయివేటు ఉద్యోగం చేస్తూనే సాధనచేసా . పొలిసు శాఖలో పనిచేయాలనే కోరిక ,కుటుంబసభ్యుల కష్టాలే నన్ను ఉద్యోగ సాధనకు ప్రేరేపితం చేసాయి " అని సుమంత్ కుమార్ తెలిపారు .. తమ కుమారుడు పోలీసుగా ఎంపిక కావడం పట్ల తల్లిదండుల సంతోషానికి అవధులు లేకుండా పోయాయి

**జిల్లాలో ఆగస్టు నెలకు సంబంధించి 3,500 కొత్త పింఛన్లు :కలెక్టర్ రంజిత్‌బాషా**
పత్తికొండ, ఆగస్టు 1 జిల్లాలో ఆగస్టు నెలకు సంబంధించి 3,500 కొత్త పింఛన్లను పంపిణీ చేస్తున్నట్లు కలెక్టర్ రంజిత్‌బాషా అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబుతో కలసి పత్తికొండ మండలం దూదేకొండ గ్రామంలో కలెక్టర్ నూతన పింఛన్లను పంపిణీ చేశారు. సామాజిక పింఛన్లను వేగంగా పంపిణీ చేయడంలో కర్నూలు జిల్లా టాప్‌లో నిలుస్తోందన్నారు. గతంలో పింఛన్ తీసుకుంటూ మృతిచెందిన వారి భార్యలు, లేదా భర్తలకు ఈ నెల స్పౌజ్ పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. కర్నూలు సమీపంలో చిన్నటేకూరు గ్రామానికి చెందిన ఇద్దరు వృద్ధ మహిళలకు వారి భర్తలకు వచ్చే పింఛన్‌తోనే కుటుంబం గడిచేదన్నారు. వారు చనిపోవడంతో ఆ వృద్ధ మహిళలకు ఆసరా లేకుండా పోయిందన్నారు.

# బ్యాంక్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ.

**దొంగతనాలు జరగకుండా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు తీసుకోవాలి. మీ బ్యాంకుల సీసీటీవీ కెమెరా డేటాను క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసేలా చర్యలు తీసుకోవాలి.**

**అత్యవసర కాల్స్ నంబర్లు, మీ బ్యాంకులకు సంబంధించిన టోల్ ఫ్రీ నెంబర్లను స్పష్టంగా కనిపించేలా ప్రదర్శించాలి.**

**నేర నియంత్రణే లక్ష్యంగా పోలీస్ అధికారులు బ్యాంకులను సందర్శించి భద్రతా ప్రమాణాలు తనిఖీ చేయాలి. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ ఆగస్టు 01:**
బ్యాంకుల భద్రతా ప్రమాణాల పై జిల్లా ఎస్పీ శ్రీ అధిరాజ్ సింగ్ రాణా జిల్లాలోని అన్ని బ్యాంకుల మేనేజర్లతో నేడు జిల్లా పోలీసు కార్యాలయంలోని మీటింగ్ హాల్ నందు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఆంధ్రప్రదేశ్ లోని పలు జిల్లాలలో మరియు మధ్యప్రదేశ్,హర్యానా, తమిళనాడు పలు రాష్ట్రాలలో జరిగిన బ్యాంక్ దొంగతనాల గురించి తెలియజేస్తూ అలాంటి సంఘటనలు నంద్యాల జిల్లాలో జరగకుండా బ్యాంక్ అధికారులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు. ప్రతి బ్యాంకు అదికారులు మీ బ్యాంకు ప్రవేశ/ నిష్క్రమణ మార్గాలు, చుట్టుపక్కల పరిసరాలు కనిపించేలా సీసీ టీవీ కేమరాలను అమర్చడమే కాకుండా ఏటీఎం ల వద్ద 24%శ%7 పనిచేసే డే అండ్ నైట్ రికార్డు అయ్యే దృశ్యం స్పష్టంగా కనపడేలా అత్యాధునిక %ఎణ% కెమెరాలను అమర్చుకోవాలి.వాటి డేటా క్లౌడ్ స్టోరేజ్ లో నిక్షిప్తం చేసుకునేలా చర్యలు తీసుకోవాలి.
నగదు రవాణా సమయంలో శిక్షణ పొందిన లైసెన్స్ కలిగిన ఆయుధం ఉన్న గార్డులను నియమించాలన్నారు. బ్యాంకు అనుసంధానంగా పనిచేసే గార్డు నుండి సిబ్బంది వరకు వారి వివరాలు




తెలిసి ఉండాలి.
మీ బ్యాంక్ నందు అత్యవసర కాల్ నెంబర్లు మరియు సైబర్ క్రైమ్ కు సంబందించిన హెల్ప్ లైన్ నెంబర్లను స్పష్టంగా ప్రదర్శించాలి.ఏదైనా అనుకోని సంఘటన జరిగినప్పుడు నియమించబడిన బ్యాంకు అధికారులకు,సంబందిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసే సౌకర్యంతో కూడిన భద్రతా అలారం వ్యవస్థ ను ఏర్పాటు చేసుకోవాలి.సెక్యూరిటీ మరియు ఫైర్ సెక్యూరిటీ పరికరాల పనితీరును క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలి.బ్యాంకు ఉద్యోగులకు మరియు ప్రీమియం కస్టమర్లకు తరచుగా శిక్షణా తరగతులు మరియు మాక్ డ్రిల్స్ ద్వారా భద్రత యొక్క వివిధ అంశాలపై అవగాహన కల్పించాలి.
కొందరి ఖాతాదారుల ఖాతాలలో అతి పెద్ద మొత్తాలలో లావాదేవీలు జరిగినప్పుడు బ్యాంకు అధికారులు అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్ల గురించి ఖాతా దారులను అప్రమత్తం చేయాలన్నారు.లోన్ యాప్స్ , ఫిషింగ్ ఈమెయిల్స్, ఓటిపి ఫ్రాడ్స్, ఏపీకే ఫైల్స్, డిజిటల్ ఫ్రాడ్స్, ఇన్వెస్టిమెంట్ ఫ్రాడ్స్ గురించి ఖాతాదారులకు బ్యాంకులలో హెచ్చరిస్తూ సైబర్ మోసాల గురించి తెలియజేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించాలన్నారు.జిల్లాలోని పోలీసు అధికారులందరూ మీ పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్యాంకులను నెలకు ఒక్కసారైనా సందర్శించి సెక్యూరిటీ పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి బ్యాంక్ అధికారులతో మాట్లాడాలని ఆదేశాలు జారీ చేశామన్నారు.ఎవరైనా సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోతే తక్షణ సహాయం కొరకు 1930 టోల్ ఫ్రీ నెంబర్ తో పాటు ఈ క్రింది బ్యాంకుల యొక్క టోల్ ఫ్రీ నంబర్ల ద్వారా కూడా సహాయం పొందవచ్చు

1). యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1800222242
2). ఐడిబిఐ బ్యాంక్ 18002094324.
3). ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ 18004252045.
4). కెనరా బ్యాంక్ 18001030.
5). హెచ్డిఎఫ్సి బ్యాంక్ 18002600.
6). స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 18001234.
7). ఐసిఐసిఐ బ్యాంక్ 18002662.
8). బ్యాంక్ ఆఫ్ ఇండియా 18001031906.

# విపత్తు సాయం కోసం ప్రత్యేక దళం !

విపత్తుల సమయంలో సకాలంలో స్పందించేలా వ్యవస్థను పటిష్టం చేసుకోవాల్సిన అవసరం ఉంది.విపత్తు నిర్వహణకు కూడా ఆర్మీలాంటి దళాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తే మంచిది. భూకంపాలు, అగ్నిప్రమాలు, వరదలు లాంటి ప్రమాదాల సమయాల్లో తక్షణం స్పందించేలా శిక్షణ ఇవ్వాల్సి ఉంటుంది. దేశంలో ఎక్కడ ఏ మూల ప్రమాదం జరిగినా సహాయక చర్యలకు దిగేలా తీర్చిదిద్దాలి. ఇలాంటి దళాలను ఏర్పాటు చేయడంతో పాటు,ఆర్థిక సంపత్తిని కూడా కట్టిబెడితే మంచిది. దీనిద్వారా విపత్తు నిర్వహణతో పాటు, నిరుద్యోగ సమస్యకూడా కొంతమేర తీరవచ్చు. విపత్తు నిర్వహణ అన్నది ఉమ్మడి వ్యవహారంగా ఉంటనే ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తక్షణం ఆదుకునేలా చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. దీనికి ప్రత్యేక యంత్రాంగం ఏర్పాటు చేసుకోవాలి. ప్రత్యేకంగా నిధులను సమకూర్చాలి. లేదా కేంద్ర,రాష్ట్రాలు ఉమ్మడిగా నిధులు సమకూర్చాలి. అలాగే దీనిని సైన్యంలో ఒక భాగంగా చేస్తే మంచి ఫలితాలు వస్తాయి. భారత్ లాంటి దేశానికి ఇది తక్షణావసరమని పాలకులు గుర్తించాలి. ఇప్పటివరకు జరిగిన అనేక విప్తతులను దృష్టిలో పెట్టుకుని తగిన తర్ఫీదు ఇచ్చి స్వయం శక్తిగా దీనిని రూపొదించాలి. దేశంలో ఎక్కడ ఏ మూలన ఎలాంటి ఉపద్రవం వచ్చిపడినా తక్షణం రంగంలోకి దిగేలా అన్ని రాష్ట్రాల్లో సన్నద్ధంగా ఉండేలా చూడాలి.

ఈ దిశగా ఆలోచ నలు చేసి ఆచరణకు సిద్దపడాలి. ఎన్డీఆర్ఎఫ్ దళాలు ఉన్నా దానిని మరితంగా పటిష్టం చేయాలి. దీనికి ఆర్మీ తరహా వ్యవస్థ అవసరం ఉంది. దేశంలో ఏ మూల ఎలాంటి ఉపద్రవం ముంచుకుని వచ్చినా సకాలంలో చేరుకుని సేవలు అందించే విధంగా తయారు కావాల్సి ఉంది. రైలు ప్రమాదాలు కావచ్చు.. వరదలు, భూకంపాలు వంటి ప్రకృతి వైపరీత్యాల సమయంలో సకాలంలో సత్వర సేవలు అందించే వీలు కలుగుతుంది. ఇటీవలి వరదలు, రైలు ప్రమాదాలు చూశాక శిక్షిత సిబ్బందంది అవసరముందని తెలుస్తోంది. దానికి సాంకేతికంగా సహాయ సహకారం అందించాలి. ప్రస్తుతానికి విపత్తులను ఎదుర్కోవడంలో ఆయా రాష్ట్రాల ప్రభుత్వాలు అనుసరించిన మార్గాలే ఇప్పుడు శరణ్యంగా మారాయి. ఈ దుస్థితి పోవాలంటే ఓ అత్యున్నత వ్యవస్థ అవసరం అన్నది గుర్తించాలి. కేంద్రరాష్ట్రాలు ఇందుకు ముందుకు రావాలి. ఉమ్మడిగా వ్యవస్థను తయారు చేసుకోవాలి. దీనిని ఆర్మీలో భాగంగా చేస్తే మరీ మంచిది. సాధారణ ఆర్మీ ఇలాంటి సమయాల్లో అంతగా పనిచేయకపోవచ్చు. కానీ అప్పుడు ఎక్కడ ఏ ఉపద్రవం వచ్చినా రంగంలోకి దిగేలా అవకాశం ఉంటుంది. ఏటా దేశవ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా వరదలు ముంచెత్తుతున్నాయి. భారీ వర్షాల మూలంగా పెద్దయెత్తున నీరు వచ్చి చేరుతుండడంతో ప్రధానమైన డ్యాముల గేట్లను తెరవాల్సి రావడంతో దిగువన ఉన్న లోతట్టు ప్రాంతాలు జలదిగ్బంధనంలో చిక్కుకుని



విలవిల్లా డుతున్నాయి. విపత్తుల సమయంలో స్వతంత్ర వ్యవస్థ రంగంలోకి దిగి ప్రజలను కాపాడడంతో పాటు, సహయాక చర్యల్లో నిమగ్నమయ్యేలా ఉంటే విమర్శలకు ఆస్కారం ఉండదు. హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర, కర్నాటక, కేరళ తమిళనాడు, తెలంగాణ, ఎపిల్లో ఏటా కుండపోతగా కురుస్తున్న వర్షాలతో ప్రజాజీవనం అతలాకుతలం అవుతున్నాయి. పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు, విరిగిపడుతున్న కొండ చరియలు, తెగిపోయిన రోడ్లు సాధారణ పౌర జీవనాన్ని అతలాకుతలం చేస్తున్నాయి. లోతట్టు ప్రాంత ప్రజలను సకాలంలో సహాయక శిబిరాలకు తరలించడం, ప్రాణనష్టాన్ని తగ్గించగలగడం అన్నది ఇలాంటి సమయాల్లో ముఖ్యం. పునరావాస శిబిరాల్లో బాధితులకు మంచినీరు, ఆహారం, మందులు వంటి కనీస సదుపాయాలు కల్పించడం, అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కూడా ముఖ్యమే. ప్రత్యేక యంత్రాంగం ఉండివుంటే వెంటనే రంగంలోకి దిగి యుద్ధ ప్రాతిపదికపై సహాయక చర్యలు చేపట్టే వీలుంటుంది. ప్రస్తుత వ్యవస్థలో ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షితంగా బయటకు తీసుకురావడంలో కేంద్ర, రాష్ట్ర విపత్తు, సహాయక బృందాలు ప్రశంసనీయమైన కృషిచేస్తున్నాయి. అయితే ఇందులో ప్రధాన భూమిక రాష్ట్రాలదిగానే ఉంటోంది. అలాగాకుండా వ్యవస్థ ఉంటే సాయం కోసం కేంద్రంవైపు చూడాల్సిన ఆగత్యం రాదు. ఇప్పటికే స్వచ్ఛంద సంస్థలు, సహకార సంఘాలు, చలన చిత్ర పరిశ్రమ, ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు, ప్రజలు ఉదారంగా ముందుకు వచ్చి విరాళాలందిస్తున్నారు. అయితే ఏటా ఎక్కడో ఓ చోట ఇలాంటి విపత్తులు సర్వ సాధారణంగా మారిన దశలో ప్రత్యేక,శాశ్వత ఏర్పాటు అవసరాన్ని గుర్తించాలి. అసాధారణ వరదలు కావడంతో పెద్దయెత్తున ఆస్తినష్టం కలిగించాయి. ఇటీవలి వరదల్లో వేల ఎకరాల్లో పంటలు తుడిచి పెట్టుకునిపోయాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ, సహాయక అథారిటీని పటిష్టపరచినప్పటికీ ఇప్పుడు సంభవించిన విపత్తు అసాధారణమైనది. దీనిని ఎదుర్కోవడం అంత తేలికేమీ కాదు. అయినా, పరిస్థితి తీవ్రతకు మించిన వేగంతో ప్రభుత్వం కదిలింది. నదికి ఇరువైపులా వున్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేసింది. ఇకపోతే విపత్త బృందం ఉంటే నష్టం అంచనా కూడా వెంటనే గుర్తించవచ్చు. లేకుంటే కేంద్రబృందం ఎప్పుడో నెల తరవాత రావడం...పోటోలు చూడడం.. అంచనా వేయడం జరుగుతోంది. అలా గాకుండా వెంటనే నష్టం అంచనాలు కూడా జరిగిపోవాలి. సహాయక చర్యలతో పాటు పునరావాస చర్యల్లో కూడా ఈ బృందాలు పాల్గొనేలా చేయాలి. ఇలా చేస్తే మంచి ఫలితాలతో పాటు సకాలంలో సాయం అందగలదు.

# బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితా

**● వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచిన ఇసి ● సంబంధిత అధికారల వద్ద అభ్యంతరాల పరిశీలన**

**న్యూఢిల్లీ,ఆగస్ట్1:** బీహార్‌లో ముసాయిదా ఓటర్ల జాబితాను భారత ఎన్నికల సంఘం శుక్రవారం ప్రచురించింది. ఓటర్లు ఇసిఐ వెబ్‌సైట్‌లో వారిపేర్లను తనిఖీ చేసుకోవచ్చు. ఇసిఐ జాబితా ప్రకారం.. జూన్‌లో ఎస్‌ఐఆర్ ప్రారంభం కావడానికి ముందు బీహార్‌లో 7.93 కోట్ల మంది నమోదిత ఓటర్లు ఉన్నారు. అయితే తాజాగా విడుదలైె ముసాయిదా జాబితాలో ఎంతమంది ఓటర్లు ఉన్నారో తెలియాల్సి వుంది. ముసాయిదా జాబితా ప్రచురణతో పాటు– ' క్లెయిమ్‌లు మరియు అభ్యంతరాల' ప్రక్రియ కూడా ప్రారంభమైంది. ఇది సెప్టెంబర్ 1 వరకు కొనసాగనుంది. ఈ సమయంలో ముసాయిదాలో పేర్లను తప్పుగా తొలగించారనే ఫిర్యాదులు ఉన్నవారు సంబంధిత అధికారులను సంప్రదించవచ్చు. ఈ ఏడాది చివరలో బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇసిఐ బీహార్‌లో చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటర్ల సవరణపై ప్రతిపక్షాలు ఆందోళన వ్యక్తం చేస్తున్న సంగతి తెలిసిందే. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్న కేంద్ర ఎన్నికల సంఘం.. ఇటీవల రాష్ట్రంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్‌ఐఆర్)ను చేపట్టిన సంగతి తెలిసిందే. ఆ పక్రియ అనంతరం ఓటరు ముసాయిదా జాబితాను ఈసీ శుక్రవారం విడుదల చేసింది. దీన్ని ప్రధాన రాజకీయ పార్టీలకు అందజేసింది. అయితే, ప్రస్తుతానికి ఈ ముసాయిదా జాబితాలో చేర్చిన వివరాలు ఇంకా వెబ్‌సైట్‌లో పూర్తిగా అందుబాటులోకి రాలేదు. కానీ, ఓటర్లు ఈసీ వెబ్‌సైట్‌లో తమ పేర్లను చెక్ చేసుకోవచ్చని అధికారులు వెల్లడించారు. ఈ జాబితాలో సవరణలకు నెల రోజులు అంటే సెప్టెంబరు 1 వరకు గడువు కల్పించారు. అర్హులైన




వ్యక్తుల పేర్లను జాబితాలో చేర్చడానికి, అనర్హులుగా భావించినవారి పేర్లను తొలగించడానికి పౌరులు, రాజకీయ పార్టీలు ఈలోగా ప్రతిపాదనలు చేయొచ్చని అధికారులు స్పష్టంచేశారు. ముసాయిదా జాబితాను రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో.. గుర్తింపు పొందిన పార్టీలకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రత్యేక సమగ్ర సవరణకు ముందు రాష్ట్రంలో 7.93 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఈ సవరణ చేపట్టగా.. కీలక విషయాలు బయటపడిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలో 52 లక్షల మంది ఓటర్లు సంబంధిత చిరునామాల్లో లేరని వెల్లడైంది. 18 లక్షల మంది ఓటర్లు చనిపోగా, 26 లక్షల మంది ఇతర నియోజక వర్గాలకు మారినట్లు– ఈసీ తెలిపింది. మరో ఏడు లక్షల మంది ఓటర్లు రెండుచోట్ల ఓటు– నమోదు చేసుకున్నట్లు– అధికారుల పరిశీలనలో తేలింది. అయితే, ఈ సమగ్ర సవరణను కాంగ్రెస్ సహా ప్రతిపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగానే ఓటర్లను తొలగిస్తున్నారని దుయ్యబట్టాయి. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ప్రస్తుతం ఈ వ్యవహారం అత్యున్నత న్యాయస్థానం వద్ద పెండింగ్‌లో ఉంది.

# మీ ఆలోచనలే మిమ్మల్ని నిర్దేశిస్తాయి



మీకు వచ్చే ఆలోచనలే మిమ్మల్ని ఉన్నతమైన స్థానంలో నిలబెడతాయి. అంటే మీ జీవితకాలంలో మీరు నేర్చుకున్న పాఠాలు, విలువలు, మీరు బాల్యంలో తీసుకున్న శిక్షణ మొదలైనవన్ని మీ జీవితకాలంలో ఎదో ఒక సందర్భంలో మిమ్మల్ని ఉన్నతమైన స్థానంలోకి తీసుకొని వెళతాయి. ఒకవేళ మీరు అలాంటి స్థానంలో లేరు అంటే అది మీ అభ్యాసన లోపం కాదు. మీరు శిక్షణను సరిగ్గా ఉపయోగించుకోలేదని అర్థం. ఓ జాలరి నివసించే ఊరిలో ఒక కోటీశ్వరుడు కూడా ఉండేవాడు. జాలరి ప్రతిరోజు సముద్రంలో వేటకి వెళ్ళి వలకి చిక్కిన చేపలను అమ్ముకొని వచ్చిన డబ్బులతో పిల్లల్ని పోషించుకునేవాడు. అలాగే కోటీశ్వరుడు తన దగ్గర వున్న డబ్బుమీద నియంత్రణ లేకుండా విపరీతంగా ఖర్చుపెట్టి వున్నదంతా పోగొట్టుకొని జాలరి ఇంటి పక్కన వున్న ఓ ఇంట్లోకి మారుతాడు.ఆ పేదరికంలో వున్న జాలరితోపాటు ఇతను కూడా రోజు సముద్రంలో చేపల వేటకి వెళ్ళేవాడు. పేదజాలరి వలకి చిక్కిన చేపల్ని తన దినచర్యలో భాగంగా అమ్ముకొని కాలం వెళ్ళదీసేవాడు. అతని ఇంటి పక్కన వున్న మరొక జాలరి మాత్రం తన వలకు చిక్కిన చేపల్ని అమ్ముకొని వాటి ద్వారా వచ్చిన డబ్బుల్ని తన కుటుంబ అవసరాలుపోను మిగిలినవి పొదుపు చేసుకునేవాడు. ఇలా రోజులు గడుస్తున్న కొద్దీ పేదజాలరి పేదవాడిలాగే ఉండిపోయాడు. పేదజాలరి ఇంటి పక్కకు మారిన మరొక జాలరి మాత్రం తను పోగేసుకున్న డబ్బులతో చిన్న చిన్న పడవలను, మరబోట్లను కొని ఇంకా ఎక్కువగా చేపలు పట్టి కోట్లకు అధిపతిగా మారుతాడు. చూశారా పేదరికంలో వున్న జాలరి పేదవాడిగానే మిగిలిపోతే కోటీశ్వరుడిగా వుండి డబ్బు మీద నియంత్రణలేక పేదవాడిగా మారి జాలరి ఇంటి పక్కకు వెళ్ళి మళ్ళీ కోటీశ్వరుడిగా మారతాడు.ఇక్కడ కోటీశ్వరుడు తన స్వయం కృతాపరాధం వల్ల పేదవాడిగా మారి మళ్ళీ తను సంపాదించిన చిన్న మొత్తంలో దాచుకొని వ్యాపారాన్ని విస్తృతం చేసి రెండోసారి మళ్ళీ ధనవంతుడయ్యాడు. మరి పేద జాలరి మాత్రం అలా ఆలోచించలేకపోయాడు. అలా మీరు కూడా పేదజాలరి లాగే ఆలోచించాలనుకుంటే అది మీ ఇష్టం.



## అంపైర్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఆగ్రహం

ఓవెల్ వేదికగా ఇంగ్లాండ్, భారత్ ఐదో టెస్టు జరుగుతోంది. టాస్ ఓడి టీమ్ఇండియా బ్యాటింగ్‌కు దిగగా.. 23 ఓవర్ల వద్ద వర్షం అంతరాయం కలిగించింది. దీంతో మ్యాచ్‌ను కొద్దిసేపు ఆపేయాల్సిన పరిస్థితి వచ్చింది. ఆ సమయానికి భారత్ స్కోరు 72/2 గా ఉండగా.. క్రీజులో సాయి సుదర్శన్ (25లి), శుభ్‌మన్ గిల్ (15లి) ఉన్నారు.అయితే ఈ మ్యాచ్‌లో జరిగిన ఓ సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో తీవ్రంగా విమర్శలు గుప్పిస్తుంది. ఆన్‌ఫీల్డ్ అంపైర్లలో ఒకరైన కుమార్ ధర్మసేనపై టీమ్ఇండియా ఫ్యాన్స్ ఇప్పుడు నెట్టింట దుమ్మెత్తిపోస్తున్నారు. ఇంగ్లాండ్ అడగబోతున్న రివ్యూకి ఆ అంపైర్ ముందే సైగలు చేయడమే దానికి ప్రధాన కారణం.ఇంగ్లాండ్ బౌలర్ జోష్ టంగ్ వేసిన 13వ ఓవర్‌లో రెండో బంతిని సాయి సుదర్శన్ ఆడాడు. ఇన్‌స్వింగ్ యార్కర్‌గా వచ్చిన ఈ బంతిని డిఫెండ్ చేసుకోబోయి టీమ్ఇండియా బ్యాటర్ సాయి సుదర్శన్ కింద పడిపోయాడు. అయితే అప్పటికే ఆ బంతి బ్యాటును తాకింది. దాన్ని గమనించని బౌలర్, ఇతర ఇంగ్లాండ్ ఆటగాళ్లు ఎల్బీడబ్ల్యూ కోసం అప్పీల్ చేశారు. అయితే అదే సమయంలో అంపైర్ గా వ్యవహరిస్తున్న కుమార్ ధర్మసేన.. 15 సెకన్ల రివ్యూ సమయం అవ్వకముందే ఇంగ్లాండ్ ఆటగాళ్లకు సైగలు చేస్తూ హింట్ ఇచ్చాడు.ఆ బంతి ఇన్‌సైడ్ ఎడ్జ్ తాకిందని చేతి వేళ్లతో బౌలర్ జోష్ టంగ్‌కు సిగ్నల్ ఇచ్చాడు. దీంతో ఇంగ్లాండ్ జట్టు ఆ బంతికి రివ్యూకు వెళ్లలేదు. ఒకవేళ ఆ బంతికి ఇంగ్లాండ్ ఆటగాళ్లు రివ్యూ కోరితే వాళ్లకు ఓ రివ్యూ పోయేది. అయితే ఈ క్రమంలో ఇంగ్లాండ్ రివ్యూ కోల్పోకుండా అంపైర్ కాపాడడని నెటిజన్లు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. అందుకు సంబంధించిన వీడియో ఇప్పుడు వైరల్ అయ్యింది.

## 224పరుగులకు ఆలౌటైన టీమిండియా

### అర్ధ సెంచరీతో ఆడుకున్న కరుణ్ నాయర్
### 5/33తో రాణించిన గస్ అట్కిన్సన్ ఫైఫర్

ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఆఖరిదైన ఐదో టెస్టులో టీమిండియా ఓ మాదిరి స్కోరుకే పరిమితమైంది. సవాలు విసిరే ఈ పిచ్ పై శుక్రవారం రెండో రోజు ఆట ప్రారంభమైన కాసేపటికే తొలి ఇన్నింగ్స్ లో 69.4 ఓవర్లలో 224పరుగులకు ఆలౌటైంది. వెటరన్ బ్యాటర్ కరుణ్ నాయర్ అర్ధ సెంచరీ (109 బంతుల్లో 57, 8 ఫోర్లు)తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. ఇంగ్లీష్ బౌలర్లలో గస్ అట్కిన్సన్ ఫైఫర్ (5/33)తో సత్తా చాటాడు. ఈ మ్యాచ్ లోనే చోటులో దక్కించుకున్న కరుణ్.. జట్టులో ఏకైక ఫిఫ్టీతో తన స్థానానికి న్యాయం చేశాడు. మరోవైపు ఈ మ్యాచ్ కు గాయం కారణంగా క్రిస్ వోక్స్ దూరమయ్యాడు. టెయిలెండర్లు త్వరగా ఔటయ్యే బలహీనతను టీమిండియా మరోసారి ప్రదర్శించింది. శుక్రవారం రెండోరోజు ఉదయం 204/6 తో తొలి ఇన్నింగ్స్ ను కొనసాగించిన భారత్ మరో 20 పరుగులు జోడించి మిగతా నాలుగు వికెట్లను కోల్పోయింది. 218 పరుగుల వద్ద కరుణ్ ను జోష్ టంగ్ ఎల్బీగా ఔట్ చేశాడు. ఆ తర్వాత గస్ అట్కిన్సన్ త్వరగా మూడు వికెట్లను తీసి, ఫైఫర్ ను నమోదు చేశాడు. వరుసగా వాషింగ్టన్ సుందర్ (26),



మహ్మద్ సిరాజ్, ప్రసిధ్ కృష్ణ లను డకౌట్ చేశాడు. దీంతో ఓ మాదిరి స్కోరుకే టీమిండియా పరిమితమైంది. ఈ వికెట్ పై 280 పరుగుల యావరేజీ స్కోరు కాగా, టీమిండియా ఆ మార్కును దాటలేక పోయింది. ఇక ఈ మ్యాచ్ లో బౌలింగ్ లైనప్ లో ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగింది. మహ్మద్ సిరాజ్ వరుసగా సిరీస్ లో ఐదో టెస్టు ఆడుతుండగా, ప్రసిధ్, ఆకాశ్ దీప్ రీ ఎంట్రీ ఇచ్చారు. కేవలం ముగ్గురు పేసర్లతోనే బరిలోకి దిగుతుండటంతో వీలైనంత త్వరగా వికెట్లను తీయాలని విశ్లేషకులు సూచిస్తున్నారు. ఇక ఈ మ్యాచ్ లో ఇరుజట్లు నాలుగేసి మార్పులతో బరిలోకి దిగిన సంగతి తెలిసిందే. రిషభ్ పంత్, శార్దూల్ ఠాకూర్, అన్షుల్ కాంబోజ్, జస్ ప్రీత్ బుమ్రా ల స్తానాల్లో ధ్రువ్ జురెల్, కరుణ్ నాయర్, ప్రసిధ్, ఆకాశ్ దీప్ బరిలోకి దిగుతున్నారు. ఇక ఇంగ్లాండ్ జట్టులో కెప్టెన్ బెన్ స్టోక్స్, జోఫ్రా ఆర్చర్, బ్రైడెన్ కార్స్, లియామ్ డాసన్ లు ఈ మ్యాచ్ కు దూరమయ్యారు. వారి స్థానాల్లో జాకబ్ బెతెల్, గస్ అట్కిన్సన్, జోష్ టంగ్, జామీ ఒవర్టన్ లు జట్టులోకి వచ్చారు. ఇక ఐదు టెస్టుల అండర్సన్-టెండూల్కర్ ట్రోఫీలో 2-1తో ఇంగ్లాండ్ ఆధిక్యంలో ఉన్న సంగతి తెలిసిందే.

## టెస్టు ఫార్మాట్‌లో రాణించిన కరుణ్ నాయర్

భారత క్రికెట్‌లో ఒకప్పుడు తారాజువ్వలా దూసుకొచ్చి అంతలోనే తెరమరుగైన క్రికెటర్ కరుణ్ నాయర్ సుదీర్ఘ విరామం తర్వాత మళ్లీ టెస్టు ఫార్మాట్‌లో సత్తా చాటాడు. ఓవల్ మైదానం వేదికగా ఇంగ్లండ్‌తో జరుగుతున్న టెస్ట్ సిరీస్‌లో భాగంగా చివరి మ్యాచ్‌లో 52 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన నాయర్, భారత్‌కు దన్నుగా నిలిచాడు. దాదాపు దశాబ్దం క్రితం ఇంగ్లండ్‌పై చేసిన అజేయ ట్రిపుల్ సెంచరీ తర్వాత, టెస్టుల్లో అతని మొదటి 50o స్కోరు ఇదే కావడం విశేషం. అంటే సరిగ్గా 3,148 రోజుల నిరీక్షణ తర్వాత కరుణ్ నాయర్ యాభైకి పైగా పరుగులు చేయడం ఇప్పుడే కావడం గమనార్హం.ఈ సిరీస్‌లోని మొదటి మూడు టెస్టుల్లో కరుణ్ ప్రదర్శన అంతంత మాత్రంగానే ఉంది. మొదటి టెస్టులో ఓ ఇన్నింగ్స్‌లో ఏకంగా డకౌట్ అయ్యాడు, మరో ఇన్నింగ్స్ లో 20 పరుగులు చేశాడు. రెండో టెస్టులో 31, 26 పరుగులు చేశాడు. మూడో టెస్టులో 40 పరుగులు చేసి కొంత ఆశలు రేపినప్పటికీ, తర్వాతి ఇన్నింగ్స్‌లో 14 పరుగులకే పరిమితమయ్యాడు. దీంతో నాలుగో టెస్టుకు అతన్ని జట్టు నుంచి తప్పించారు. అయితే, చివరిదైన ఐదో టెస్టుకు మళ్లీ అతనికి అవకాశం దక్కింది, ఈసారి అతను ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అద్భుతమైన హాఫ్ సెంచరీతో అదరగొట్టాడు.మామూలు పరిస్థితుల్లో ఆడితే కరుణ్ నాయర్ అర్ధ సెంచరీకి ఇంత ప్రాముఖ్యం లభించేది కాదు. ఓవల్ పిచ్ పచ్చగా, బౌలర్లకు అనుకూలంగా ఉన్న పరిస్థితుల్లో, పైగా మబ్బులు కమ్మేసిన వాతావరణంలో బ్యాటింగ్ చేయడం భారత బ్యాట్స్‌మెన్‌లకు సవాలుగా మారింది. భారత జట్టు



83/3 తో కష్టాల్లో ఉన్నప్పుడు కరుణ్ నాయర్ క్రీజులోకి వచ్చాడు. తన అనుభవాన్ని రంగరించి బ్యాటింగ్ చేస్తూ 98 బంతుల్లో 52 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్‌లో 7 బౌండరీలు ఉన్నాయి. జట్టు స్కోరు 200 దాటడంలో, వాషింగ్టన్ సుందర్‌తో కలిసి 51 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పడంలో నాయర్ కీలక పాత్ర పోషించాడు. పిచ్ కఠినంగా ఉండటం, ఒకవైపు వికెట్లు పడిపోతున్న సమయంలో ఇంగ్లాండ్ బౌలర్లకు ఎదొరొడ్డి 52 పరుగులతో అజేయంగా నిలవడంతో మొదటి రోజు ఆటలో కరుణ్ ప్రత్యేకంగా నిలిచాడు.2016 డిసెంబర్ 19న చెన్నైలో ఇంగ్లండ్‌తో జరిగిన టెస్టులో కరుణ్ నాయర్ అద్భుతమైన అజేయ 303 పరుగులు చేశాడు. అది అతని టెస్టు కెరీర్‌లో కేవలం మూడో టెస్టు మాత్రమే. ఆ ఇన్నింగ్స్‌లో 32 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. వీరేంద్ర సెహ్వాగ్ తర్వాత ట్రిపుల్ సెంచరీ సాధించిన రెండో భారత బ్యాట్స్‌మెన్‌గా నాయర్ చరిత్ర సృష్టించాడు. ఆ సమయంలో కరుణ్ నాయర్‌పై టీమిండియా ఎన్నో ఆశలు పెట్టుకున్నా ఆ స్థాయిలో మళ్లీ ప్రదర్శన చేయలేకపోయాడు. తర్వాత అతని ఫామ్ కూడా పడిపోయింది. జట్టులో అతనికి చాలాసార్లు అవకాశం ఇచ్చినా సద్వినియోగం చేసుకోలేకపోయాడు. దీంతో అతను జట్టు నుంచి దూరమయ్యాడు. ఆ తర్వాత సుమారు ఎనిమిది సంవత్సరాల పాటు భారత టెస్టు జట్టుకు దూరమయ్యాడు.జాతీయ జట్టుకు దూరమైనప్పటికీ, కరుణ్ నాయర్ దేశీయ క్రికెట్‌లో నిలకడగా రాణించాడు. 2023-24 దేశీయ సీజన్‌కు ముందు కర్ణాటక నుంచి విదర్భకు మారిన తర్వాత అతని కెరీర్ కాస్త గాడినపడింది. 2023-24 సీజన్‌లో అతను 10 మ్యాచ్‌లలో 690 పరుగులు చేశాడు. ఆ తర్వాత 2024-25 రంజీ ట్రోఫీలో మరింత మెరుగ్గా రాణించి 9 మ్యాచ్‌లలో 863 పరుగులు సాధించాడు. రంజీ ఫైనల్‌లో కేరళపై సెంచరీ చేసి విదర్భకు మూడో రంజీ ట్రోఫీ అందించడంలో కీలకపాత్ర పోషించాడు. దీంతో దాదాపు ఎనిమిది సంవత్సరాల తర్వాత కరుణ్ నాయర్‌కు ప్రస్తు ఇంగ్లాండ్ టూర్‌లో చోటు దక్కింది.33 ఏళ్ల కరుణ్ నాయర్ ఇప్పటివరకు భారత జట్టు తరపున 9 టెస్ట్ మ్యాచ్‌లు ఆడాడు (ఓవల్ టెస్ట్‌ను మినహాయించి). ఈ 9 టెస్టుల్లో 13 ఇన్నింగ్స్‌లలో అతను 505 పరుగులు చేశాడు, ఇందులో ఒక ట్రిపుల్ సెంచరీ ఉంది. అతని టెస్ట్ కెరీర్ సగటు సుమారు 38.84. టెస్ట్ క్రికెట్‌తో పాటు, కరుణ్ భారత్ తరపున 2 వన్డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు కూడా ఆడాడు. ఇందులో 46 పరుగులు సాధించాడు. దేశీయ క్రికెట్‌లో కర్ణాటక తరపున అతను అసాధారణ ప్రదర్శన చేశాడు, ముఖ్యంగా రంజీ ట్రోఫీలో స్థిరమైన స్కోరింగ్‌తో తన సత్తా చాటాడు. 8 సంవత్సరాల విరామం తర్వాత, లీడ్స్‌లో జరిగిన టెస్ట్ మ్యాచ్‌తో అతను భారత టెస్ట్ జట్టులోకి తిరిగి ప్రవేశించాడు.

## శుభ్‌మన్ గిల్ ఆల్‌టైమ్ రికార్డ్



లండన్ ఓవల్ టెస్టులో టీమ్ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్ చరిత్ర సృష్టించాడు. ఈ సీజన్‌లో తొలి మ్యాచ్ నుంచి ఫుల్ ఫామ్‌లో ఉన్న గిల్ తాజాగా ఐదో టెస్టులో 46ఏళ్ల రికార్డును బ్రేక్ చేశాడు. ఐదో టెస్టు తొలి రోజు మ్యాచ్‌లో గిల్ లంచ్ బ్రేక్ సమయానికి (15) పరుగులు చేశాడు. దీంతో ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన భారత కెప్టెన్‌గా గిల్ రికార్డుల్లోకెక్కాడు. ఈ క్రమంలోనే మాజీ కెప్టెన్ సునీల్ గావస్కర్ రికార్డ్ బ్రేక్ చేశాడు. ప్రస్తుతం గిల్ ఈ సిరీస్‌లో 743 పరుగులు చేశాడు. గతంలో ఈ లిస్ట్‌లో సునీల్ గావస్కర్ 732 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. 1978-79లో వెస్టిండీస్‌పై గావస్కర్ ఈ స్కోర్ సాధించాడు. దీంతో దాదాపు 46ఏళ్లుగా గావస్కర్ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన కెప్టెన్‌గా కొనసాగుతూ వచ్చాడు. తాజా సిరీస్‌లో గిల్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. కాగా, ఈ సిరీస్‌లో గిల్ ఇప్పటికే 743 పరుగులు చేశాడు. 9 ఇన్నింగ్స్‌ల్లో 92.88 సగటుతో గిల్ ఈ గణాంకాలు నమోదు చేశాడు. ఇందులో నాలుగు సెంచరీలు ఉన్నాయి. అలాగే ఈ సిరీస్‌లో టాప్ స్కోరర్‌గానూ గిల్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. అయితే ఓ టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు బాదిన టీమ్ఇండియా ప్లేయర్లలో గావస్కర్ 774 పరుగులతో టాప్‌లో ఉన్నాడు. ఈ మ్యాచ్‌లోనే గిల్ ఈ రికార్డు కూడా బ్రేక్ చేసే ఛాన్స్ ఉంది. టెస్టు హిస్టరీలో సింగిల్ సిరీస్‌లో ఓ ప్లేయర్ బాదిన అత్యధిక పరుగులు 974. ఆస్ట్రేలియా లెజెండరీ క్రికెటర్ డాన్ బ్రాడ్‌మన్ 1930లో యాషెస్ సిరీస్‌లో ఇంగ్లాండ్‌పై 974 పరుగులు చేశాడు. అలాగే ఈ సిరీస్‌లో బ్రాడ్‌మన్ మొత్తం 4 సెంచరీలు సాధించాడు. గత 95 ఏళ్ల నుంచి టెస్టు సిరీస్‌లో అత్యధిక పరుగులు నమోదు చేసిన రికార్డ్ బ్రాడ్‌మన్ పేరిటే కొనసాగుతూ వస్తోంది. ప్రస్తుత సిరీస్‌లో ఈ రికార్డ్ బ్రేక్ చేసేందుకు గిల్‌కు ఛాన్స్ ఉంది.ఈ సిరీస్‌లో ఇప్పటిదాకా గిల్ 743లి పరుగులు చేశాడు. మరో 231 పరుగులు చేస్తే, గిల్ వరల్డ్ రికార్డ్ బ్రేక్ చేసిన బ్యాటర్ అవుతాడు. ఈ మ్యాచ్‌లో ఇంకో రెండు ఇన్నింగ్స్‌లు ఆడాల్సి ఉంది. రెండో ఇన్నింగ్స్‌ల్లోనూ భారీ ఇన్నింగ్స్ ఆడితేనే గిల్‌కు ఆ ఘనత సాధించే ఛాన్స్ ఉంది. మరి గిల్ ఏం చేస్తాడో చూడాలి!ప్రస్తుత సిరీస్‌లో గిల్ శతకాల మోత మోగిస్తున్నాడు. ఇటీవల మాంచెస్టర్ వేదికగా జరిగిన నాలుగో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో సెంచరీతో రాణించారు. ఈ సిరీస్‌లో గిల్‌కు అది నాలుగో శతకం. తొలి టెస్టులో శతకం బాదగా, ఎడ్జ్‌బాస్టన్ టెస్టులో (269 పరుగులు, 161 పరుగులు) రెండు సెంచరీలు నమోదు చేశాడు. దీంతో క్రికెట్ ద్వైపాక్షిక టెస్టు సిరీస్‌లో అత్యధిక సెంచరీలు బాదిన కెప్టెన్‌గా దిగ్గజాలు సునీల్ గావస్కర్, డాన్ బ్రాడ్‌మన్ మన్ రికార్డును సమం చేశాడు.

## వరుసగా విఫలమౌతున్న జైస్వాల్

తన తొలి ఆస్ట్రేలియా పర్యటనలో యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన బ్యాటింగ్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. అలాంటి పరిస్థితిలో, ఇంగ్లాండ్ పర్యటనలో కూడా యువ భారత ఓపెనర్ నుంచి ఇలాంటి ప్రదర్శన ఆశించారు. దీనికి తోడు, జైస్వాల్ కూడా ఇలాంటి ఆరంభాన్ని పొంది మొదటి ఇన్నింగ్స్‌లో అద్భుతమైన సెంచరీ సాధించాడు. కానీ ఆ తర్వాత, అతని ప్రదర్శన ప్రత్యేకంగా ఏం లేదు. ఇప్పుడు, జైస్వాల్ ఓవల్ టెస్ట్ తొలి ఇన్నింగ్స్‌లో కూడా సింగిల్ డిజిట్‌కే అలసిపోయాడు. ఈ విధంగా, ఈ సిరీస్‌లో ఆరోసారి, అతను 50 కంటే తక్కువ స్కోరుకే ఔటయ్యాడు. కానీ, అతను 7వ సారి కూడా అదే విధంగా ఔట్ కావడం జట్టు ఆందోళనలను పెంచింది. భారత్, ఇంగ్లాండ్




మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ లో చివరి మ్యాచ్ జులై 31న ప్రారంభమైంది. ఈ మ్యాచ్ లోనూ టాస్ ఓడిన టీం ఇండియా ముందుగా బ్యాటింగ్ ప్రారంభించింది. కానీ ఈసారి కూడా టీం ఇండియాకు మంచి ఆరంభం లభించలేదు. నాల్గవ ఓవర్ లో జైస్వాల్ ను గస్ అట్కిన్సన్ ఎల్బీడబ్ల్యూగా అవుట్ చేసి జట్టుకు తొలి షాక్ ఇచ్చాడు. ఈ ఇన్నింగ్స్ లో జైస్వాల్ మరోసారి టీం ఇండియాకు భారీ ఆరంభం ఇవ్వలేకపోయాడు. ఎందుకంటే, అతను కేవలం 2 పరుగులకే ఔటయ్యాడు.ఈ సిరీస్‌లో ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో జైస్వాల్ సెంచరీ చేశాడు. తర్వాతి మ్యాచ్‌లో కూడా జైస్వాల్ ఇలాంటి ప్రదర్శన చేస్తాడని ఊహించారు. కానీ, తర్వాతి 8 వరుస ఇన్నింగ్స్‌లలో జైస్వాల్ బ్యాటింగ్‌తో కేవలం 2 అర్ధ సెంచరీలు మాత్రమే చేశాడు. 4 సార్లు సింగిల్ ఫిగర్‌కు అవుట్ అయ్యాడు. వీటిలో, జైస్వాల్ 2 సార్లు తన ఖాతాను కూడా తెరవలేకపోయాడు. మొత్తం మీద, ఈ సిరీస్‌లో అతని స్కోర్లు వరుసగా 101, 4, 87, 28, 13, 0, 58, 0, 2గా ఉన్నాయి.

## కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశా...

### • వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్

టీమిండియా మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీ బాత్రూమ్‌లో ఏడవడం చూశానని వెటరన్ స్పిన్నర్ యుజ్వేంద్ర చాహల్ తెలిపాడు. 2019 వన్డే ప్రపంచకప్ సెమీఫైనల్లో న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఓటమి కోహ్లీ తట్టుకోలేకపోయాడని గుర్తు చేసుకున్నాడు. కోహ్లీతో పాటు జట్టులోని ఆటగాళ్లంతా కన్నీటి పర్యంతమయ్యారని చెప్పాడు. ఇంగ్లండ్ వేదికగా జరిగిన ఈ ప్రపంచకప్‌లో అసాధారణ ప్రదర్శనతో సెమీస్ చేరిన భారత్.. తృటిలో విజయాన్ని చేజార్చుకుంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ మ్యాచ్ రెండు రోజుల పాటు జరగ్గా.. టీమిండియా గెలుపు కోసం జడేజా, ధోనీ ఆఖరి వరకు పోరాడారు. కానీ చివర్లో ధోనీ రనౌట్‌గా వెనుదిరిగడంతో టీమిండియాకు ఓటమి తప్పలేదు. ఆ పరాజయాన్ని భారత అభిమానులు కూడా జీర్ణించుకోలేకపోయారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న చాహల్.. ఈ మ్యాచ్‌ను గుర్తు చేసుకున్నాడు. '2019 వన్డే ప్రపంచకప్‌లో టీమిండియా ఓటమి తట్టుకోలేక కోహ్లీ కన్నీటి పర్యంతమయ్యాడు. అతనే కాదు జట్టులోని ఆటగాళ్లంతా ఏడ్చారు. నేనే చివరిగా క్రీజులో నుంచి వచ్చా. కోహ్లీని దాటి ముందుకెళ్తుంటే అప్పటికే అతని కళ్లలో నీళ్లు తిరిగాయి. ధోనీకి అదే ఆఖరి మ్యాచ్. ఆ క్షణమే బౌలింగ్‌లో నేను 15 పరుగులు తక్కువగా ఇవ్వాల్సిందని అనిపించింది. నేను ఇంకొంచెం ఉత్తమంగా బౌలింగ్ చేసి ఉంటే బాగుండేదనిపించింది.'అని చాహల్ పేర్కొన్నాడు. ఆ మ్యాచ్‌లో చాహల్ 10 ఓవర్లో 63 పరుగులిచ్చి ఒక్క వికెట్ మాత్రమే తీసాడు.




# నేషనల్ అవార్డ్స్ బెస్ట్ మూవీగా భగవంత్ కేసరి,,

## సుకుమార్ కూతురికి అవార్డు..





ప్రతిష్టాత్మకమైన 71వ జాతీయ చలనచిత్ర అవార్డులు కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రకటించింది. ఢిల్లీలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో 2023 సంవత్సరానికి జాతీయ చలనచిత్ర అవార్డులను జ్యూరీ హెడ్ , నిర్మాత అశుతోష్ గోవారికర్ ప్రకటించారు. అయితే ఈసారి టాలీవుడ్ సినిమాలకు పంట పండిందనే చెప్పాలి. వివిధ కేటగిరీల్లో తెలుగు చిత్రాలు సత్తా చాటి పురస్కారాలు దక్కించుకున్నాయి. ఆ పూర్తి వివరాలు మీకోసం. భగవంత్ కేసరి భళా! ఈసారి కేంద్రం ప్రకటించిన నేషనల్ ఫిల్మ్ అవార్డుల్లో ఉత్తమ తెలుగు చిత్రంగా భగవంత్ కేసరి నిలిచింది. టాలీవుడ్ నటసింహం బాలకృష్ణ లీడ్ రోల్ లో నటించిన ఆ సినిమాను సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావిపూడి తెరకెక్కించారు. శ్రీలీల, కాజల్ అగర్వాల్, అర్జున్ రాంపాల్ సహా పలువురు కీలక పాత్రలు పోషించారు. సన్ స్క్రీన్స్ బ్యానర్ పై సాహు గారపాటి నిర్మించారు. హను-మాన్ కు రెండు అవార్డులు యంగ్ హీరో తేజ సజ్జా, టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ కాంబినేషన్ లో రూపొందిన హను- మాన్ మూవీ ఎలాంటి హిట్ అయిందో అందరికీ తెలిసిందే. పాన్ ఇండియా రేంజ్ లో సత్తా చాటిన ఆ సినిమాకు ఇప్పుడు రెండు క్యాటగిరీల్లో నేషనల్ అవార్డులు దక్కడం విశేషం. ఉత్తమ యాక్షన్ (స్టంట్ కొరియోగ్రఫీ), ఉత్తమ యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్ విభాగాల్లో హను-మాన్ కు అవార్డులు వరించాయి. ఊరు పల్లెటూరు సాంగ్ కు గాను.. ఆ తర్వాత ఉత్తమ గేయ రచయితగా టాలీవుడ్ లిరిక్ రైటర్ కాసర్ల శ్యామ్ కు జాతీయ చలనచిత్ర అవార్డు దక్కింది. బలగం సినిమాలోని ఊరు పల్లెటూరు సాంగ్ కు గాను పురస్కారానికి ఎంపికయ్యారు. వేణు యెల్దండి దర్శకత్వం వహించిన బలగం మూవీలోని ఆ పాట.. అందరి హృదయాలను తాకింది. సాంగ్ లోని ప్రతీ ఒక్క లిరిక్ కూడా అద్భుతంగా ఉంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. బేబీ సాయి రాజేష్ కు అవార్డు.. యంగ్ హీరో హీరోయిన్లు ఆనంద్ దేవరకొండ, వైష్ణవి చైతన్య లీడ్ రోల్స్ లో నటించిన బేబీ మూవీ.. చిన్న సినిమాగా విడుదలై భారీ విజయం సాధించింది. గతంలో పలు అవార్డులు కూడా అందుకుంది. ఇప్పుడు జాతీయ పురస్కారాల్లో రెండు అవార్డులు దక్కాయి. ఉత్తమ స్క్రీన్‌ప్లేకి గాను దర్శకుడు సాయి రాజేశ్ ను జాతీయ అవార్డు వరించింది. ప్రేమిస్తున్నా సాంగ్ కు గాను పీవీఎన్ ఎస్ రోహిత్ కూడా బెస్ట్ సింగర్ గా అవార్డు సాధించారు. సుకుమార్ కూతురికి కూడా.. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ సుకుమార్ కుమార్తెకు ఉత్తమ బాల నటిగా అవార్డు వరించింది. గాంధీ తాత చెట్టులో యాక్టింగ్ కు గాను సుకృతి వేణి అవార్డును సాధించింది. బడా ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఆ సినిమాకు పద్మావతి మల్లాది దర్శకత్వం వహించారు. తన నటనతో ఆకట్టుకున్న సుకృతి అవార్డుకు ఎంపికయ్యారు.

## అజయ్‌గా యోగి ఆదిత్యనాథ్ బయోపిక్

### చిత్రానికి సెన్సార్ బోర్డు సర్టిఫికెట్ నిరాకరణ




ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా తెరకెక్కిన 'అజయ్' అనే సినిమాకు సెన్సార్ బోర్డు నుంచి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. ఈ చిత్రానికి సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. యోగి ఆదిత్యనాథ్ జీవితం ఆధారంగా ఓ సినిమా రాబోతున్న విషయం తెలిసిందే. 'అజయ్: ది అన్‌టోల్డ్ స్టోరీ ఆఫ్ ఎ యోగి' అనే టైటిల్‌తో రాబోతున్న ఈ సినిమాకు రవీంద్ర గౌతమ్ దర్శకత్వం వహిస్తుండగా.. యోగి పాత్రలో బాలీవుడ్ నటు-డు అనంత్ జోషి యోగి కనిపించబోతున్నాడు. ఈ చిత్రంలో పరేష్ రావాల్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ప్రముఖ రచయిత శాంతను గుప్తా రాసిన 'ది మాంక్ హూ బికేమ్ చీఫ్ మినిస్టర్' అనే పుస్తకం ఆధారంగా ఈ చిత్రం తెరకెక్కుతుంది. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. ఈ సినిమాకు సర్టిఫికెట్ జారీ చేయడానికి సెన్సార్ బోర్డు నిరాకరించింది. ఈ సినిమాకి సెన్సార్ ఇవ్వడం కుదరదని వెల్లడించింది. దీంతో ఈ చిత్ర దర్శక, నిర్మాతలు ముంబై హైకోర్టును ఆశ్రయించారు. శుక్రవారం దీనిపై విచారణ జరుగబోతుంది. అయితే ఈ పిటిషన్‌పై కోర్టు స్పందిస్తూ.. సెన్సార్ బోర్డును కొన్ని ప్రశ్నలు అడిగింది. ఈ సినిమాకు ప్రేరణనిచ్చిన నవల ఎనిమిదేళ్లుగా ప్రజలకు అందుబాటు-లో ఉన్నప్పుడు ఎటు-వంటి అభ్యంతరాలు రాలేదు. మరి అదే నవల ఆధారంగా తెరకెక్కిన సినిమాకు ఎందుకు అభ్యంతరాలు వస్తాయి.. సెన్సార్ ఎందుకు నిరకరించారో చెప్పాలంటూ సెన్సార్ బోర్టును హైకోర్టు ఆదేశించింది. సినిమాకు సెన్సార్ ఆలస్యం చేయడానికి గల కారణాలను వివరించాలని కోర్టు ఆదేశించింది. దీనిపై స్పందించిన బోర్డు రెండు రోజుల్లో నిర్ణయం తీసుకుంటామని కోర్టుకు హామీ ఇచ్చింది.

## ఆసక్తికరంగా వచ్చినవాడు గౌతమ్ టీజర్

యంగ్ హీరో అశ్విన్ బాబు చేస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'వచ్చినవాడు గౌతమ్' టీజర్ సినిమా మీద ఆసక్తి ఏర్పరిచింది. ఈ సినిమాకి మామిడాల ఎం.ఆర్ కృష్ణ దర్శకత్వం వహిస్తున్నారు. అరుణశ్రీ ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రొడక్షన్ నెంబర్ 3గా రూపొందుతున్న ఈ సినిమాని నిర్మాత టి.గణపతి రెడ్డి గ్రాండ్ గా నిర్మిస్తున్నారు. ప్రవల్లిక యోగి కో - ప్రొడ్యూసర్. ఇప్పటికే విడుదలైన టీజర్ ట్రెమండస్ రెస్పాన్స్ తో సినిమాపై అంచనాలు పెంచింది. ఆగస్ట్ 1 హీరో అశ్విన్ బాబు బర్త్ డే సందర్భంగా ఆయనకి విషెష్ అందిస్తూ మేకర్స్ ఒక పవర్ ఫుల్ పోస్టర్ రిలీజ్ చేశారు. అశ్విన్ బాబు ఇం-టె-న్స్ లుక్ లో కనిపించిన ఈ పోస్టర్ అదిరిపోయింది. ఇటీవలే భారీ బడ్జెట్ తో హైవోల్టేజ్ -ల్గ÷కె-మాక్స్ యాక్షన్ సీక్వెన్స్ షూట్ పూర్తి చేశారు. హై టెక్నాలజీని వాడి ఈ యాక్షన్ సీక్వెన్స్ షూట్ చేశారు. రియా సుమన్ హీరోయిన్ గా నటిస్తున్న ఈ చిత్రంలో అయేషా ఖాన్, మురళీ శర్మ, సచిన్ ఖేడేకర్, అజయ్,÷ం గణేష్, కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి ఎం.ఎన్. బాల్ రెడ్డి సినిమాటోగ్రఫీ, గౌర హరి మ్యూజిక్ అందిస్తున్నారు. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే మేకర్స్ రిలీజ్ డేట్ ని అనౌన్స్ చేయనున్నారు.




## రామ్ సినిమాకు కలిసి వచ్చే భాగ్యం..?



విజయ్ దేవరకొండ కింగ్ డమ్ వచ్చింది. అందులో భాగ్య శ్రీ రోల్ పై ఫ్యాన్స్ అసంతృప్తి తెలిసిందే. కనీసం ఆ సాంగ్ ఉంచినా బాగుండేదని ఫీల్ అవుతున్నారు. కింగ్ డమ్ లో సినిమా ఫ్లో మిస్ చేస్తుందని ఆ సాంగ్ కూడా లేపేశారు మేకర్స్. విజయ్, భాగ్య శ్రీ కెమిస్ట్రీ వర్క్ అవుట్ కాలేదు. ఐతే ఈ సినిమాపై హోప్స్ పెట్టుకున్న భాగ్య శ్రీకి పెద్ద షాక్ తగిలింది. కింగ్ డం యావరేజ్ టాక్ తో అలా అలా వెళుంది. హిట్టు పడితే ఏకంగా స్టార్ రేంజ్.. ఐతే ఈ సినిమాపై భాగ్య శ్రీ బోర్స్ చాలా ఎక్కువ అంచనాలే పెట్టుకుంది. ఇంకేముంది ఇది హిట్టు పడితే ఏకంగా స్టార్ రేంజ్ కి వెళ్లొచ్చు అనుకుంది. కానీ అమ్మడు అనుకున్నది ఒకటైతే జరిగింది మరొకటి. కింగ్ డమ్ రిజల్ట్ తేలింది. ఇక రామ్ సినిమా ఒకటి ఉంది. ఐతే రామ్ సినిమాలో మాత్రం భాగ్య శ్రీకి మంచి పాత్ర దక్కిందని తెలుస్తుంది. రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా సినిమాలో భాగ్య శ్రీ రాం లవర్ గా నటిస్తుంది. సినిమాలో ఆమె పాత్ర చాలా కీలకం అవుతుంది. సినిమాలో రామ్, భాగ్య శ్రీ జోడీ కూడా ఆకట్టుకుంటుందని అంటున్నారు. ఈ సినిమాతో భాగ్య శ్రీ కచ్చితంగా ఆడియన్స్ కి రీచ్ అవుతుందని అంటున్నారు. భాగ్య శ్రీ బోర్స్ కింగ్ డమ్ డిజప్పాయింట్ చేసినా రామ్ ఆంధ్రా కింగ్ తాలూకా మాత్రం నిలబెడుతుందని అంటున్నారు. అది తెలియాలంటే మాత్రం రామ్ సినిమా వచ్చే దాకా వెయిట్ చేయాలి. రాం ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా నుంచి నువ్వుంటె చాలే సాంగ్ వచ్చింది. ఆ సాంగ్ రామ్ రాశాడని తెలిసిందే. మరి భాగ్య శ్రీ కెరీర్ కి రామ్ సినిమా ఏమేరకు హెల్ప్ అవుతుందో చూడాలి. రామ్ మాత్రం ఈ సినిమా మీద చాలా హోప్స్ పెట్టుకున్నాడు. రామ్ ఈ సినిమాలో యంగ్ లుక్స్ తో అదరగొట్టబోతున్నాడని తెలుస్తుంది. డబుల్ ఇస్మార్ట్ మీద భారీ హోప్స్ పెట్టుకున్న రామ్ ఆ మూవీ ఇచ్చిన షాక్ నుంచి కోలుకుని ఆంధ్రా కింగ్ తాలూకా సినిమా చేశాడు. ఈ సినిమాను మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తుండగా మహేష్ బాబు పి డైరెక్ట్ చేస్తున్నాడు. సినిమా రిలీజ్ ఎప్పుడన్నది ఇంకా క్లారిటీ రాలేదు కానీ రామ్ ఫ్యాన్స్ మాత్రం ఈ మూవీ పై మంచి అంచనాలు పెట్టుకున్నారు.

## మహావతార్ నరసింహకు జనం నీరాజనం




పౌరాణిక పాత్రలకు తిరుగులేదని మరోసారి నిరూపించింది 'మహావతార్ నరసింహ' అనే సినిమా. నిజానికి, ఈ సినిమాని హోంబాలే ప్రొడక్షన్స్ వాళ్ళు రిలీజ్ చేయడానికి ముందుకు వచ్చేవరకు అసలు ఈ సినిమా ఒకటి ఉందని కూడా ఆడియన్స్‌కి తెలియదు. హోంబాలే ఫ్యాన్ ఇండియా లెవెల్‌లో సినిమాని రిలీజ్ చేయడానికి రెడీ అవ్వడం, తెలుగులో గీత ఆర్ట్స్ డిస్ట్రిబ్యూషన్ చేయడంతో సినిమా మీద చర్చ జరిగింది. తర్వాత వచ్చిన ట్రైలర్ కూడా పెద్దగా ఆడియన్స్‌ని థియేటర్లకు రప్పించలేకపోయింది. కానీ, సినిమా చూసిన వారంతా సినిమా అద్భుతం అంటూ అబ్బురపడుతూ సోషల్ మీడియాలో మౌత్ టాక్ స్ప్రెడ్ చేయడంతో సినిమాకి ఇప్పుడు కలెక్షన్ల వర్షం కురుస్తోంది. తాజాగా, ఈ సినిమా ఇప్పటివరకు 53 కోట్ల రూపాయల కలెక్షన్లు రాబట్టినట్లుగా అధికారికంగా ప్రకటించింది సినిమా యూనిట్. ఇప్పటివరకు ఈ సినిమా 53 కోట్ల బాక్స్ ఆఫీస్ గ్రాస్ సాధించినట్లు- వెల్లడించారు. ఈ సినిమాని క్లీమ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద శిల్పా ధావన్ నిర్మించగా, అశ్విన్ దర్శకుడిగా వ్యవహరించారు. ఈ సినిమాని హిందీలో అనిల్ తడానికి సంబంధించిన ఏ ఏ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూట్ చేయగా, ఒక్కొక్క భాషలో ఆయా భాషల్లో సిద్ధహస్తులైన డిస్ట్రిబ్యూటర్ల చేత రిలీజ్ చేయించారు. దీంతో సినిమా మీద అందరి దృష్టి పడడమే కాదు, సినిమా మంచి టాక్‌తో దూసుకుపోయింది. ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, తెలుగు రాష్ట్రాల విషయానికి వచ్చేసరికి విజయ్ దేవరకొండ కింగ్డమ్ సినిమా కంటే కొన్ని చోట్ల ఈ సినిమా బుకింగ్స్‌లో డామినేట్ చేయడం గమనార్హం. దాదాపు వారం గడుస్తోంది.